కర్నూలు | నంద్యాల
వార్త
13 జనవరి , 2025 సోమవారం పేజీలు 4

## భృంగివవాహనంపై.. శ్రీస్వామిఅమ్మవారు..!







**శ్రీశైలంప్రాజెక్టు, జనవరి12, ప్రభాతవార్త**

శ్రీశైలం మహాపుణ్యక్షేత్రంలో సంక్రాంతి బ్రహ్మోత్సవాల రెండవ రోజున శ్రీస్వామిఅమ్మవార్లు బృంగివాహనంపై ఉరేగారు. ఏడురోజులపాటు నిర్వహించబడే బ్రహ్మోత్సవాల్లో విశేష పూజలు నిర్వహించడం జరుగుతుంది. ఉత్సవాల్లో బాగంగానే యాగశాల యందు శ్రీచండీశ్వరస్వామివారికి ప్రత్యేక పూజాదికాలు జరిపించబడ్డాయి. అనంతరం లోక కలా ్యణం కోసం చతుర్వేద పారాయణలు, జపాలు, రుద్రపారాయణ చేయడం జరిగింది. తరువాత మండపారాధనలు, పంచావర ణార్చనలు, రు ద్రహోమం, కార్యక్రమాలు ఆగమ శాస్త్రాం ప్రకారంగా జరిపించబడ్డాయి. అదే విధంగా సాయంకాలం ప్రదోశకాలపూజలను, హోమాలను, జరిపించి తరువాత జపానుష్టానాలు జరిపించబడ్డాయి. వాహనసేవలలో బాగంగా శ్రీస్వామిఅమ్మవారి ఉత్సవమూర్తులను అక్కమహాదేవి అలంకారమండపంలో భృంగివాహనంపై వేంచేపు చేయించి ప్రత్యేక పూజాదికాలు నిర్వహించబడ్డాయి. తరువాత గంగధర మండపం నుండి పురవీధుల్లో గ్రామోత్సవం జరిపించబడింది. గ్రామోత్సవములో జానపద కళారూపాల ప్రదర్శన, కోలాటం, తదితర కార ్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ గ్రామోత్సవంలో దేవస్థానం కార్యనిర్వ హాణాదికారి యం. శ్రీనివాసరావు దంపతులు, అర్చకులు, వేదపండింతులు, అధికారులు, భక్తులు పెద్ద సంఖ్యాలో పాల్గోన్నారు.

## కోట్లాది రూపాయల పేదల స్థలం టిడిపి నేత కబ్జా

- స్థలవివాదంపై కోర్టులో కేసు
- స్థలం చుట్టూ ఫిన్సింగ్ ఏర్పాటు

**జూపాడుబంగ్లా, జనవరి 12, ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన జూపాడుబంగ్లాలో కోట్లాది రూపాయల విలువైన పేదల స్థలాలు కబ్జాకు గురువుతునా ్నయి. తహాశీల్ధార్ కార్యాలయం ఎదురుగా వున్న పేదల స్థలవివాదం కోర్టులో కేసు వుంది. అయినా టిడిపి నేత కోర్టులో కేసును లెక్కచేయకుండా పేదల స్థలాల చుట్టూ ఫిన్సింగ్ ఏర్పాటు చేశారు. ఈ స్థలవివాద పంచాయితీ పోలీసుస్టేషన్‌కు చేరింది. వివరాల్లో కెళ్లితే.. జూపాడుబంగ్లా తహాశీల్ధార్ కార్యాలయం ఎదురుగా వున్న సర్వే నెంబర్ 117 బి2లో 28 సెంట్ల ప్రభుత్వ స్థలంలో గ్రామానికి చెందిన దళిత మహిళలైన దేవమ్మ, సరోజమ్మ, జయమ్మ, సుశీలమ్మలకు ఒక్కోరికి 5 సెంట్ల ప్రకారం 2002, 2003 సంవత్సారాల్లో రెవెన్యూ అధికారులు పట్టాలు ఇచ్చారు. అయితే టిడిపి నేత 117బి2లోని 28 సెంట్ల స్థలం తమ పేరున రిజిస్ట్రేషన్ అయిందని ఆక్రమించుకునే ప్రయత్నం చేయడంతో దేవమ్మ అనే మహిళ కోర్టులో కేసు వేసింది. దీంతో జూనియర్ సివిల్‌జడ్జి కోర్టులో ఓఎస్ నెంబర్ 296/2021 కేసు నడుస్తుందని దేవమ్మ విలేకర్లతో వాపోయారు. ఈ నెల 29 వతేదిన కోర్టు వాయిదా కూడా వున్నట్లుగా ఆమె తెలిపారు. కోర్టులో స్థల వివాదం కేసు నడుస్తుండగా టిడిపి నేత అధికారుల అండతో తమ స్థలాలను ఆక్రమించారని ఆరోపించారు.





**కోసిగి, ప్రభాతవార్త:**

"సంక్రాంతి వేడుకల్లో తొలి వేడుక భోగి..నిప్పు రవ్వల కణకణలు..ఎగసిపడే మండల భగభగలు.. చీకట్లను చీల్చీ ఆ కాంతులు..చైతన్యరవాలు..గజగజ వణికించే చలి పారిపోయేలా.. మంచు తెరలు వీడిపోయేలా.. ఆ మంటల్లో పాతకు స్వస్తి..కొత్తకు స్వాగతం.. చిన్నారులకు భోగిపళ్ల ముచ్చట.. వాకిళ్లలో సప్తవర్ణ రంగవళ్లులు.. నడుమ ముచ్చట గొలిపే గొబ్బెమ్మలు.. లోగిళ్లలో బసవన్నల విన్యాసాలు.. హరిదాసుల కీర్తనలు.. ఆకాశాన ఎగిరే పతంగులు..చిన్నా, పెద్ద తేడాలేకుండా సందడితో సంబురాల సంక్రాంతికి ప్రతి పల్లె ముస్తాబైంది..భోగి మంటలతో ప్రారంభమయ్యే ఈ పండుగ సంబురాలు మూడు రోజులపాటు అంబరాన్ని అంటుతాయి.. ఈ సందర్భంగా సోమవారంతెల్లవారుజామునే భోగి మంటలు వేసేందుకు తెలుగు ప్రజలు సిద్ధమయ్యారు.. ఉత్తరాయణ కాలంలో సుఖ సంతోషాలను కోరుకుంటూభోగి మంటలను వేస్తారు.. ఈ భోగి మంటల్లో ఆవుపేడతో చేసిన పిడకలు, ఇంట్లోని పాత బట్టలు, పాత చెక్క, పాత వస్తువులనువేస్తారు..మనిషిలోని చెడును తగులబెట్టి, మంచి పెంచుకోవడమే ఈ భోగి మంటల అంతరార్ధం"..

- పల్లెపల్లెన భోగి కాంతులు..మొదలైన సంక్రాంతి సంబురాలు.
- చీకటికి చెల్లుచీటీ.. దక్షిణాయనానికి వీడ్కోలు
- పాత వాటికి స్వస్తి.. కొత్తదనానికి ఆహ్వానం..
- నేడు భోగభాగ్యాల 'భోగి'..

# సౌభాగ్యానికి సంకేతం..భోగి..!

## నా భూమిని సర్వే చేసి కొలతలువేసి హద్దులు చూపించండి సార్

- అధికారులను వేడుకుంటున్న వికలాంగురాలు ఉమామేశ్వరమ్మ

**ఆలూరు రూరల్, జనవరి12, ప్రభాతవార్త:**



నా భూమిని సర్వే చేసి కొలతలు వేసి హద్దులు చూపించాలని అధికారులను కోరుతున్న పట్టించు కోవడంలేదని ఆలూరు పట్టణానికి చెందిన వికలాంగురాలు ఉమామ హేశ్వరి ఆరోపిస్తున్నారు. ఈ సందర్భంగా ఉమామహేశ్వరమ్మ మాట్లాడుతూ తనతోపాటు ముగు ్గరు అక్కాచెల్లులు, ఒక సోదరుడు తన తల్లి లీలావతికి సంతామని తెలిపారు. కాగా తన తల్లి లీలావతికి సర్వే నంబర్ 219/బి2ఏ, సర్వే నంబర్ 219/బి2బిఏలో 2.62 ఎకరాలు పొలం ఉందని ఈ పొలాన్ని నలుగురు కుమార్తెలో ఒక కుమార్తెకు 52 సెంట్లు రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వడం జరిగిందన్నారు. తన తల్లి మృతి తరువాత తన సోదరుడు తన భాగం 52 సెంట్ల భూమిని రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగింద న్నారు. అయితే మిగిలిన భూమిని పసుపు కుంకుమ కింద సంక్రమించి నట్లు ముగ్గురు కుమార్తెల పేరు మీద రిజిస్ట్రేషన్ చేయించుకోవడం జరిగిం దన్నారు. ఈ భూమికి సంబంధించి ముగ్గురు అక్కాచెల్లెల్లకు కలిపి ఒకటే పాస్ బుక్ ఉండే విధంగా చేసుకోవడం జరిగిందన్నారు. కాగా ఈ భూమిని ముగ్గురు అక్కాచెల్లెల్ల ము భాగాలు పంచుకునేందుకు నిర్ణయించుకున్నామని ఈ మేరకు సర్వే చేసి కొలతలు వేసి హద్దులు చూపించాలని సర్వేయర్‌ను కోరామన్నారు. ఈ మేరకు దానికి సంబంధించి చలానా కూడా తీయడం జరిగిందని ఆమె తెలిపారు. అయితే సర్వేయర్ మీరు సాగులో ఉంటేనే కొలతలు వేస్తానని చెప్పడంతో ఆ పొలాన్ని ట్రాక్టర్‌తో దున్నించామని ఆమె తెలిపారు. అయితే మీరు పొలాన్ని దున్నిస్తే సరిపోదని దాంట్లో పంట సాగుచేయాలని సర్వేయర్ చెప్పడంతో ఆ భూమిలో పంటకు సంబంధించిన విత్తనాలు వేసి సాగు చేయడం జరిగిందన్నారు. అయినప్పటికి సర్వేయర్ కొలతలు వేయకుండా మమ్మల్ని కార్యాలయం చుట్టు తిప్పుకుంటున్నారని ఉమా మహేశ్వరమ్మ ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మా పొలాన్ని సర్వేచేసి కొలతలు వేసి హద్దులు చూపించా లని ఆమె కోరుతున్నారు.

## రైతన్న శ్రేయోస్సే. బుడ్డా రాజన్న శ్రేయోస్సు..!

**: సంవత్సరాల నుంచి ఎదురుచూస్తున్న రైతన్నల కలలను నిజంచేస్తున్న ఎంఎల్‌ఏ**





**ఆత్మకూరు, జనవరి12, ప్రభాతవార్త:**

సొంత నియోజకవర్గంను అభివృద్ధి చేసే లక్ష్యంగా ఎన్‌డిఏ ప్రభుత్వంలో రైతన్న శ్రేయోస్సు కోసం మరో అడుగు ముందుకు వేయనున్నారు. దశబ్దాల కాలం నుంచి రైతన్నలకు సరైన వర్షాలు లేక సాగునీరు అందక మద్యలోనే పంటలు ఎండిపోతున్న విషయాని గమనించి రైతన్న శ్రేయోస్సు... బుడ్డా రాజన్న లక్ష్యం అంటూ రైతన్నలకు భరోసా కల్పిస్తూ 6వేల ఎకరాలకు మెట్టభూములను తడి భూములుగా సాగునీరు అందించే లక్ష్యంతో ముందుకు వెళ్తున్న కూటమి ప్రభుత్వం శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి రైతన్నల అభివృద్ధిపై పాఠకులకు ప్రత్యేక కథనం.. నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు మండల పరిధిలోని బ్రిటిష్ కాలంలో నిర్మించి సిద్దాపురం చెరువు నుంచి రైతన్నలకు దాదాపుగా 23వేల ఎకరాలకు సాగునీరు అందించానే లక్ష్యంను 2018 సంవత్సరం జనవరి 8వతేదిన అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి, ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా జాతికి అంకితం చేశారు. వెలుగోడు బ్యాలెన్సింగ్ రిజర్వాయార్ నుంచి లిప్టు ఇరిగేషన్ పనులు పూర్తి చేసి రైతన్నలకు సాగునీరు అందించే ఆశయంతో పనులు పూర్తి చేసుకున్నారు. అయితే గత ఐదేళ్ళ వైసిపి పరిపాలనలో సిద్దాపురం చెరువు పరిసర ప్రాంతాలు, పంట కాల్వలు, పిల్ల కాల్వలను అభివృద్ది చేసిన దాఖలాలు కనిపించలేదు. టిడిపి ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వచ్చాక సిద్దాపురం చెరువుకు రభిసాగులో రైతన్నలకు సాగునీరు అందించేందుకు లిప్టుఇరిఏషన్ ద్వారా చెరువులు నింపాలని ఆశయ సాధన కొనసాగించారు. ముఖ్యంగా 6గ్రామాలకు దాదాపుగా 6వేల ఎకరాలకు సాగునీరు అందని విషయం దృష్టిలో ఉంచుకోని గత టిడిపి ప్రభుత్వంలో పారెస్టు ట్రెంచ్ కాల్వ వెంటా అప్రోచ్ కేనాల్ ఏర్పాటు చేసి మెట్ట భూములకు తడి భూములుగా సాగునీరు అందించాలని ప్రణాళిసిద్ధం చేశారు. ఈ ప్రాజెక్టు పనులు చేపట్టాలంటే దాదాపు రూ.15కోట్లు ఖర్చు వస్తుందని ఇంజీనిరింగ్ అధికారులు అంచనాలు వేశారు. వీటితో పాటు మరో రూ.40కోట్లు నిధులు కేటాయిస్తే ఆత్మకూరు మండలంలోని సిద్దాపురం చెరువు పరిసరా గ్రామీణ ప్రాంతాలనుంచి ప్రతి ఎకరాకు సాగునీరు అందించే విదంగా ప్రణాళిక సిద్ధం చేసుకుంటున్నారు.

## కానిస్టేబుల్.. ఆత్మహత్యయత్నం..!?

**: స్టేషన్ డిఓ ఇవ్వక పోవడంతో కానిస్టేబుల్ అత్మహత్యయత్నం**

**నంద్యాల, జనవరి 12, ప్రభాతవార్తప్రతినిధి**



విఅర్ నుండి స్టేషన్‌కు డిఓ ఇవ్వాలని ఎంత బ్రతిమాలుకున్నా ఉన్నతాదికారులు చలించక పోవడంతో మనస్థాపం చెంది కానిస్టేబుల్ ఆత్మహత్యయత్నం చేసిన సంఘటన నంద్యాల పట్టణంలో సంచనలం రేకెత్తిస్తుంది. వివరాలోకి వెల్లితే నంద్యాల జిల్లా కేంద్రంలో వేకెన్సి రిజర్వు స్థానంలో కొనసాగుతున్నా ఉమా మహేష్ చీర తో ఉరిపోసుకుని ఆత్మహత్య యత్నం చేశాడు. ఇతను నంద్యాల టూటౌన్ పరిదిలో ఉన్న పోలీసు క్వార్టర్సులో నివాసముంటున్నారు. అదివారమె మద్యహ్నం ఇంట్లో ఎవరు లేని సమయం చూసి చీరతో ప్యాన్‌కు ఉరి పోసుకున్నాడు, పరిస్థితిని గమనించిన చుట్టుపక్కల వారు ప్యాన్ కింద నుండి కిందకు దించి హుటా హుటిన నంద్యాల ప్రభుత్వఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం అక్కడే ఉన్న పద్మావతీ నగరులో హస్పటల్‌కు తరలించి వైద్యం అందిస్తు న్నారు. 24గంటలు గడిస్తే గాని చెప్పలేమని వైద్యులు చెప్పారు. అయితే ఆత్మహత్యయత్నము గల కారణము విఅర్ నుండి స్టేషన్‌కు డిఓ ఇవ్వాలని యస్‌పిని 5 నెలల నుండి బ్రతిమ లాడుతున్న చలించక పొవడంతో మనస్థాపం చెంది ఉరిపోసుకున్నాడని సమాచారం?

## భక్తులతో పోటేత్తిన శ్రీశైలక్షేత్రం

**శ్రీశైలంప్రాజెక్టు, జనవరి12, ప్రబాతవార్త :**

అష్టధశ శక్తిపీఠం, ద్వాదశ జ్యోతిర్లంగ క్షేత్రమైన శ్రీశైల మహాపుణ్యక్షేత్రం ఆదివారంనాడు భక్తులతో క్యూలైన్లన్ని పోటేత్తిపోయాయి. భక్తులతో శ్రీగిరి క్షేత్రమంతా జనసందోహంతో నిండుకుంది. భక్తులు పెద్ద సంఖ్యాలో శ్రీశైలం తరలివచ్చారు. శ్రీశైలం రహాదారులన్ని వాహనాలతో కిక్కిరిసిపోయాయి. అదే విధంగా శ్రీశైలంకు చేరుకున్న భక్తులు ఎంతో భక్తి శ్రద్ధలతో ముందుగా తమ మ్రొక్కులను తీర్చుకునేందుకు పాతళగంగలో పుణ్యస్నానాలు ఆచరించి తలనీలాలు సమర్పిస్తూ తదుపరి శ్రీస్వామిఅమ్మవార్ల దర్శనం కొరకు క్యూలైన్ల వద్దకు చేరుకుంటున్నారు. ఈ నేపధ్యాంలో ఆలయ పురవీధులన్ని భక్తుల సందడి నెలకొంది. ఆలయ క్యూలైన్‌లన్ని నిండిపోవడంతో మల్లన్న దర్శనం గంటల తరబడి భక్తులు వేచిఉంటున్నారు. ఎక్కడ చూసిన భక్తులు కిక్కిరిసిపోయారు. మల్లన్న దర్శనబాగ్యం కొరకు వచ్చిన భక్తులకు ఎటువంటి అ సౌకర్యం కలుగకుండా దేవస్థానం కార్యనిర్వహాణాధికారి యం. శ్రీనివాసరావు ఏర్పాట్లపై అదికారులను ఎప్పటికప్పుడు అడిగితెలుసుకుంటూ స్వయానా ఏర్పాట్లపై భక్తులతో ముఖాముఖి సంభాషించారు.



## సచివాలయాల్లో వేధిస్తున్న.. సిబ్బంది కొరత..!

- బదిలీలతో మూతబడుతున్న సచివాలయాలు....
- ఇన్‌చార్జి పాలనతో ఇబ్బందులు పడుతున్న సచివాలయ ఉద్యోగులు
- ప్రజలకు అందని సేవలు

**హాలహర్వి, జనవరి12, ప్రభాతవార్త;**




గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు సకాలంలో అందించాలనే లక్ష్యంతో గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం గ్రామ, వార్డు సచివాలయాలను ఏర్పాటు చేసింది. పది శాఖలకు సంబంధించిన ఉద్యోగులను నియమించింది. అయితే ప్రస్తుతం టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడు నెలలకే సచివాలయ ఉద్యోగులు బదిలీలను ప్రభుత్వం చేపట్టింది. వివరాల్లోకి వెళితే..... హాలహర్వి మండలంలోని 15 గ్రామ సచివాలయాలు ఉన్నాయి. సచివాలయంలో సిబ్బంది కొరతతో ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు సకాలంలో అందడంలేదని ప్రజలు వాపోతున్నారు. 15 సచివాలయంలో 150 మంది సచివాలయ ఉద్యోగులు ఉండాల్సి ఉంది. అయితే 15 సచివాలయాలకు గానూ కేవలం ప్రస్తుతం 40 మంది మాత్రమే సచివాలయ ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నారు. ఇటీవల సచివాలయ ఉద్యోగులు బదిలీలలో వివిధశాఖలకు చెందిన సచివాలయ ఉద్యోగులు దాదాపు 50 మంది బదిలీలపై వెళ్లారు. దీంతో కొన్ని సచివాలయాల్లో సిబ్బంది లేక సచివాలయాలు మూతబడ్డాయి. మండలం లోని బేవినహాల్, కొక్కరచేడు, కామినహాల్, సిద్ధాపురం, నిట్రవట్టి గ్రామాల్లో సచివాలయ ఉద్యోగులు లేక సచివాలయాలు మూతబడ్డాయి. దీంతో వివిధ పనుల కోసం ఆయా గ్రామాల ప్రజలు మండలకేంద్రానికి పరుగులు తీయాల్సి న పరిస్థితి ఏర్పడింది. సచివాలయంలో సిబ్బంది కొరత వల్ల ఆయా సచివాలయాల నుంచి వివిధ శాఖలకు చెందిన సచివాలయ ఉద్యోగులను ఇన్‌చార్జిలుగా నియమించారు. ఒక్కొక్క ఉద్యోగికి మూడు, నాలుగు శాఖల ఇన్‌చార్జిలు ఇవ్వడంతో సచివాలయ ఉద్యోగులు పనిభారంతో ఆందోళన చెందుతున్నారు. సచివాలయ ఉద్యోగులకు ఇన్‌చార్జిలు ఇవ్వడంతో ఎప్పుడు ఏ సచివాల యంలో ఉండాలో తెలియక ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మూడు, నాలుగు శాఖలకు ఇన్‌చార్జిలుగా ఇవ్వడంతో పని ఒత్తిడి తట్టుకోలేక కొంతమంది సచివాలయ ఉద్యోగులు సెలవుపై వెళ్తున్నారు. గత ప్రభుత్వం ఎంతో ఉన్నతమైన ఆశయంతో గ్రామ, వార్డు సచివాలయాలను ఏర్పాటు చేస్తే సిబ్బంది కొరతతో సచివాలయాలు మూతపడుతున్నాయి. ఇక ప్రభుత్వం సంక్షేమ పథకాలు సకాలంలో ప్రజలకు ఎలా అందుతాయని ప్రజలు విమర్శిస్తున్నారు. హాలహర్వి మండలంలో సచివాలయాల్లో సిబ్బంది కొరత వేధిస్తుందని, కొన్ని రోజులపాటు ఉద్యోగులను బదిలీ చేయొద్దని ప్రజాప్రతినిధులు, అధికార పార్టీల నాయకులు, మండలస్థాయి అధికా రులు కూడా జిల్లా అధికారులకు విన్నవించినా ప్రయోజనం లేకుండా పోయింది. మండలంలోని సచివాలయాల్లో 10 వెల్ఫేర్ అసిస్టెంట్లు, 7 మహిళా సంరక్షణ కార్యదర్శులు, 10 డిజిటల్ అసిస్టెంట్లు, 10 విలేజ్ సర్వేయర్లు, ఏఎన్‌ఎంలు 12, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు 12, అగ్రికల్చర్ అసిస్టెంట్లు 07, పంచాయతీ కార్యదర్శులు 08, వీఆర్వోలు 09 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి ఖాళీ పోస్టులను భర్తీ చేసి సచివాలయాల్లో తగిన సిబ్బందిని నియమించి ప్రభుత్వ సంక్షేమ పథకలు సకాలంలో ప్రజలకు అందేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

**- ఎంపీడీవో వరలక్ష్మి వివరణ**

ఈ విషయంపై ఎంపీడీఓ వరలక్ష్మిని వివరణ కోరగా... మండలంలోని 15 సచివాలయాలు ఉన్నాయని తెలిపారు. 15 సచివాలయాలకు గానూ కేవలం 40 మంది మాత్రమే సచివాలయ ఉద్యోగులు ఉన్నారని, బదిలీలు జరగడంతో సచివాలయ ఉద్యోగులు బదిలీలపై వెళ్లిపోయార న్నారు. దీంతో మండలంలోని సచివాలయాల్లో సిబ్బంది కొరత వేధిస్తుందన్నారు. సిబ్బంది కొరతతో ఆయా సచివాలయాల నుంచి వివిధ శాఖలకు ఇన్‌చార్జిలను నియమించడం జరిగిందని తెలిపారు. ఈ విషయాన్ని జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి సచివాలయాల్లో ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని కోరతామని ఆమె తెలిపారు.

## జిల్లా ప్రజలందరికీ మకర సంక్రాంతి శుభాకాంక్షలు

**: జిల్లా మంత్రులు, కలెక్టర్, ప్రజాప్రతినిధులు**

**నంద్యాల, జనవరి 12, ప్రభాతవార్త ప్రతినిధి**









సూర్య భగవానుడు దక్షిణయాన నిష్క్రమ ణతో.. మకరరాశి సంక్రమణం తో ఉత్తరాయణ పుణ్యకాలం ప్రారంభమవు తుంది.. ఇదే మకర సంక్రాంతి... ఈ నెల 13, 14, 15 తేదీలలో భోగి, మకర సంక్రాంతి, కనుమ పండుగ సందర్బంగా రాష్ట్ర మైనార్టీ సంక్షేమ, న్యాయశాఖ మంత్రి ఎన్‌ఎండి ఫరూక్, రోడ్లు భవనాలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖ మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా, జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ లు ఆదివారం ఒక ప్రకటన ద్వారా జిల్లా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్, నంద్యాల పార్లమెంట్ సభ్యులు బైరెడ్డి శబరి, ఎంఎల్సీలు, ఎమ్మెల్యేలు ప్రజలందరూ మకర సంక్రాంతి పర్వదినాలను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. రంగురంగుల ముగ్గుల హరివిల్లులు.. మధ్యలో అందమైన గొబ్బె మ్మలు.. హరిదాసుల పాటలు.. గంగిరెద్దుల ఆటలు.. భోగి పళ్ళు.. కొత్త అల్లుళ్లతో మన లోగిళ్ళలో సరికొత్త కాంతులు నింపే తెలుగింటి సంప్రదాయ పండుగ సంక్రాంతి... ఈ సంక్రాంతి ప్రజలందరి జీవితాల్లో నిత్య నూతన వెలుగులు నింపి, ఆయురారోగ్య అష్ట ఐశ్వర్యాలతో, సుఖ సంతోషాలతో, చిరునవ్వులతో, సిరి సంపదలతో ప్రజలంతా కలకాలం తులతుగాలని మనస్ఫూర్తిగా వారు ఆకాంక్షించారు.

# సౌభాగ్యానికి సంకేతం..భోగి..

(మొదటి పేజీ తరువాయి ) :

మూడు రోజుల సంక్రాంతి పండుగకు భోగితోనే అంకురార్పణ జరుగుతుంది.. వాస్తవానికి నెల రోజులు ముందు నుంచే సంక్రాంతి హడావిడి మొదలవుతుంది.. ఇది భోగితో తారాస్థాయికి చేరుతుంది..భోగి రోజున తెల్లవారుజామునే లేచి నలుగుతో స్నానం చేసి కొత్తబట్టలు ధరించి భోగి మంటల్లో ఆవు పేడతో చేసిన పిడకలతో కూడిన దండల్ని వేయడం సంప్రదాయంగా వస్తోంది..పెద్ద పండుగగా జరుపుకునే మూడు రోజుల సంక్రాంతి పండుగల్లో మొదటి రోజున మనం భోగి పండుగ జరుపుకుంటాం.. దక్షిణాయణంలోసూర్యుడు రోజు రోజుకు భూమికి దక్షిణం వైపుగా కొద్దికొద్దిగా దూరమవుతూ దక్షిణ అర్ధగోళంలో భూమికి దూరం అవడం వల్ల భూమిపైబాగా చలి పెరుగుతుంది.. ఈ చలి వాతావరణాన్ని తట్టుకునేందుకు ప్రజలు సెగ కోసం భగభగమండే చలి మంటలు వేసుకునేవారు..ఉత్తరాయణం ముందు రోజుకు చలి విపరీతంగా పెరగడం, ఈ చలిని తట్టుకునేందుకు వేసే మంటలు, దక్షిణాయణంలో ప్రజలు తాముపడిన కష్టాలను అగ్నిదేవుడికి ఆహుతి చేస్తూ రాబోయే ఉత్తరాయణంలో సుఖ సంతోషాలను ఇమ్మని కోరుతూ వేసే మంటలను భోగిమంటలంటారని తెలిసిందే. అలాగే ఈ పండుగ రోజున భోగి మంటలు ఎందుకు వేస్తారో వాటి పురాణం, శాస్త్రీయ కారణాలు తెలుసుకుందాం..

**బలి చక్రవర్తి భూమిపైకి వచ్చే రోజు:**

బుగ్ అనే సంస్కృత పదం నుండి భోగి అనే పదం వచ్చింది.. భోగం అంటే సుఖం.. పూర్వం ఇదే రోజున శ్రీ రంగనాథస్వామిలో గోదాదేవి లీనమై భోగాన్ని పొందిందని, దీని సంకేతంగా భోగి పండుగ ఆచరణలోకి వచ్చిందనేది ఒక కథనం..అలాగే శ్రీ మహావిష్ణువువామనావతారంలో బలి చక్రవర్తిని పాతాళానికి తొక్కిన పురాణా గాధా తెలిసిందే..అయితే ఆ తరువాత బలి చక్రవర్తికి పాతాళ రాజుగాఉండమని, ప్రతి సంక్రాంతికి ముందురోజున పాతాళం నుండి భూలోకానికి వచ్చి ప్రజలను ఆశీర్వాదించమనే వరం ఇవ్వడం జరిగిందట.. దీంతో బలి చక్రవర్తి రాకను ఆహ్వానించడానికి భోగి మంటలు వేస్తారని మన పురాణాల్లో చెప్పబడింది..అదేవిధంగా శ్రీకృష్ణుడు గోవర్ధన గిరిని ఎత్తిన పవిత్రమైన రోజు కూడా ఇదే కావడం విశేషం..ఇక శివున్ని వాహనమైన బసవన్నను భూమిపైకి పంపించి రైతుల పాలిట దైవాన్నిభూమికి దిగివచ్చిన రోజు కూడా ఇదే అనేది పురాణాల గాధ..

**భోగం కలిగిందే భోగి:**

భోగమంటే ఆనందాన్ని అనుభవించడమని అర్థం.. భూమి తాను సంతృప్తిగా ధాన్యాన్ని ఇచ్చాననే ఆనందాన్ని అనుభవిస్తూ, వృషభం తన శ్రమకి ఫలితం లభించిందని సంతోష పడే రోజు..ముఖ్యంగా ధాన్యాన్ని ఇబ్బడి ముబ్బడిగా గాదెలకు చేర్చగలిగాననే సంతోషంతో యజమాని గాదెలన్నీ నిండాయనే ఆనందాన్ని అనుభవిస్తూ, పిచ్చుకలు కంకుల నిండా ఉన్న ధాన్యాన్ని తినగలుగుతాన్నామనే తృప్తితో ఇలా పశు, పక్షి, మానవ జీవరాశులన్నీ భోగంతో గడుపుకునే పండుగే భోగి.. నిజమైన భోగం ఎప్పుడంటే ఆకాశ వర్షం భూమికి చేరి పంట చేతికొచ్చినప్పుడే..పూర్వ కాలంలో తల్లులందరూ తమ పిల్లల్ని నిద్రలేపి వాళ్ల తలపై మాడును నువ్వుల నూనెతో అద్దుతూ ఆశీర్వచనాలని హృదయపూర్వకంగా చేసి, ఎక్కడా ఏ రక్తనాళంలోనూ రక్తప్రసరణ మందంగా ఉండకుండా ఉండేలా బలంగా శరీరాన్ని మర్థించి నలుగు పెట్టి, కుంకుడు రసంతో రుద్ది, అభ్యంగ స్నానాన్ని చేయించి వాళ్లకి సుఖనిద్ర కలిగేలా చేస్తారు.. స్వేద రంధ్రాలన్నీ తెరుచుకున్న కారణంగా శరీరానికి ఆనందానుభవంకల్గిస్తుంది ఈ పర్వదినం.. అందుకే ఇది భోగి, ఆరోగ్యపరమైన అంతర్యం ఇది..

# కబడ్డీ క్రీడాకారులకు టీ షార్టులు పంపిణీ



**జూపాడుబంగ్లా, జనవరి 12, ప్రభాతవార్త:** జూపాడుబంగ్లా మండలం తరిగోపుల గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహిస్తున్న కబడ్డీ పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు గ్రామానికి చెందిన కోట్ల సంతోష్ కుమార్‌రెడ్డి రూ.10 వేలు విలువ చేసే టీ షార్టులను విరాళంగా అందజేశారు. వీటిని గ్రామ పెద్దలు,మాజీ సర్పంచ్ నారాయణరెడ్డి, దొరబాబు, సంతోష్‌కుమార్‌రెడ్డిలు క్రీడాకారులకు పంఫిణీ చేశారు.ఈ కార్యక్రమంలో అర్జున్‌రెడ్డి, మహేష్‌రెడ్డి, హరినాడజ్ రెడ్డి, కోట్ల నారాయణరెడ్డి, టైలర్ కృష్ణ, మల్లయ్య ,లక్ష్మన్నలు పాల్గొన్నారు.

# క్రికెట్ పోటీలను ప్రారంభించిన మండల వైసీపీ కన్వీనర్ అంబటి గురివిరెడ్డి

**కొలిమిగుండ్ల, జనవరి12, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని చింతలాయిపల్లె గ్రామంలో ఆదివారం కీ.శే.అంబటి శివశంకర్‌రెడ్డి జ్ఞాపకార్థం చింతలాయిపల్లె గ్రామ పంచాయతీ పరిధిలోని గ్రామాలకు క్రికెట్ పోటీలను మండల వైసీపీ కన్వీనర్ అంబటి గురివిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు గెలుపోటములు సమానంగా స్వీకరించి ఎలాంటి ఒడిదుడులకు లోనుకాకుండా క్రీడల్లో పాల్గొనాలని ఆయన సూచించారు. క్రీడలు యువతలో క్రీడ స్ఫూర్తితోపాటు పరస్పర సహకార భావం, స్నేహ భావాన్ని పెంపొందిస్తాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబటి చంద్రమోహన్‌రెడ్డి, గ్రామంలోని క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# నిరాశ్రయులకు దుప్పట్లు, స్వెటర్లు పంపిణీ చేసిన లయన్స్ క్లబ్ సభ్యులు

**- ప్రతిఒక్కరూ సాటి మనిషికి సాయపడాలని లయన్స్ క్లబ్ సభ్యుల పిలుపు**



**ఆదోనిటౌన్, జనవరి12, ప్రభాతవార్త;** ఆదోని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం శ్రీ వివేకానందస్వామి జన్మదినం సందర్భంగా నిరాశ్రయులకు దుప్పట్లు, స్వెట్టర్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ డాక్టర్ గోపీనాథ్, పట్టణాధ్యక్షులు ప్రసాదరావు, ధర్మారెడ్డి మాట్లాడుతూ అర్ధరాత్రి చలిలో వణుకుతూ రోడ్డు పక్కన, ఆలయాలు, రైల్వేస్టేషన్, బస్‌స్టేషన్ ఆవరణలో సేద తీరుతున్న నిరాశ్రయులకు దుప్పట్లు అందజేసినట్లు చెప్పారు. దాదాపు 200 దుప్పట్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ప్రతియేడాది చలికాలంలో నిరాశ్రయులకు దుప్పట్లను పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. మానవసేవే మాధవసేవ అని, ప్రతిఒక్కరూ సాటి మనిషికి సాయపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు శ్రీనాథ్‌గుప్తా, వనపరాజు, మాస్టర్ అద్వైత్ తదితరులు పాల్గొన్నారు.

# జూదాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు

**-సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వంశీధర్**



**రుద్రవరం, జనవరి 12, ప్రభాతవార్త:** శిరివెళ్ళ పోలీస్‌సర్కిల్ పరిధిలోని రుద్రవరం, శిరివెళ్ళ మండలాల్లో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గ్రామాల్లో గ్రామ శివారులో ఇతర ప్రాంతాల్లో కోడి పందాలు, పేకాట వంటి జూదాలు నిర్వహించడం పూర్తిగా నిషేధమని ఏవరైనా అటువంటి కార్యకలాపాలకు పాల్పడిన ప్రోత్సహించినా లేదా సాంప్రదాయ క్రీడలతో అసాంఘీక కార్యకలాపాలకు తోడ్పడినా అటువంటి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని సిఐ వంశీధర్ స్పష్టం చేశారు. ఈసందర్భంగా ఆయన ఆదివారం మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సాంప్రదాయాలకు ప్రతీకగా కుటుంబ సభ్యులతో ఆనందోత్సవాలతో సాంప్రదాయ క్రీడలకు ప్రాధాన్యత ఇస్తు జరుపుకోవాలన్నారు. కానీ కోడిపందాలు, జూదాలు వంటి కార్యక్రమాలు మన సంస్కృతి సమాజాన్ని దెబ్బతియడం మాత్రమే కాక ఎన్నో కుటుంబాల జీవితాలను నాశనం చేస్తాయన్నారు. మన యువత ఈ అసాంఘీక చర్యలకు దూరంగా ఉండాలని ఆయన పేర్కొన్నారు. జూదాలు యువతను ఒడిదుడుకులకు గురిచేస్తాయన్నారు. కొందరు యువకులు జూదాలకు బానిసలై కోర్టు కేసుల్లో ఇరుక్కుని తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారన్నారు. ఉద్యోగాల కోసం పాస్‌పోర్టు కోసం ధరఖాస్తు చేసే సమయంలో ఈ కేసులు మీ జీవితాలకు అడ్డంకిగా మారతాయన్నారు. అలాంటి పరిస్థితుల్లో యువత జీవితాలు అదోగతికి వెళ్లె ప్రమాదం ఉందనాన్నరు. ఇటువంటి అసాంఘీక చర్యలనుపూర్తిగా నివారించేందుకు పోలీసులు జిల్లా వ్యాప్తంగా గట్టి చర్యలు చేపడుతున్నారని ఎక్కడైనా కోడిపందేలు. జూదం ఇతర అసాంఘీక కార్యకలాపాలు జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే డయల్ 100 లేదా 112కు సమాచారం ఇవ్వవచ్చని లేక రుద్రవరం పోలీస్‌స్టేషన్ ఎస్ఐ సెల్ నం.9121101171, శిరివెళ్ళ ఎస్ఐ సెల్ నం.9121101170 కి కానీ శిరివెళ్ళ సిఐ 9121101169 నంబర్లకు ఫోన్‌ద్వారా వాట్సాప్ ద్వారా గానీ సమాచారాన్ని పంపించవచ్చని ఆయన తెలిపారు. ఈసమాచారం ఇచ్చిన వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. మీ సహకారం మాత్రమే శాంతియుత సమాజ నిర్మాణానికి పునాది అన్నారు.

# వాడ వాడలా సంక్రాంతి కాంతులు

**శిరివెళ్ల, జనవరి 12, ప్రభాతవార్త:** శిరివెళ్ల మండల పరిధిలోని కోటపాడు గ్రామ పంచాయితీలో వాడ వాడాల సంక్రాంతి పండుగ విద్యుత్ కాంతులు విరజిమ్ము తున్నట్లుగా గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. గ్రామ పంచాయితీ సర్పంచ్ డి వుశేన్‌బి గుర్రప్ప, వైసీపీ సీనియర్ నేత వంకదార సుబ్బ సత్యనారాయణ ఆధ్వర్యంలో ఆదివారం ప్రధాన కూడళ్ళల్లో విద్యుత్ స్థంబాలకు ఎల్ఇడి విద్యుత్ బల్బుల మరమ్మతులకు గురికాగ వాటిస్థానంలో నూతన బల్బులు ఏర్పాటు చేసి సంక్రాంతి దినం సందర్భంగా ప్రతివీధిలో ఎల్ఈడి వెలుగులు నింపుతున్నారని గ్రామ ప్రజలు పేర్కొన్నారు. యువకులు ఉత్సాహవంతులైనటువంటి గ్రామ పంచాయితీ సర్పంచ్ డి వుశేన్‌బి గుర్రప్ప, వంకదార సుబ్బసత్యనారాయణ గ్రామ అభివృద్ధి గ్రామ ప్రజల శ్రేయస్సు,మౌలిక వసతుల కల్పన ధ్యేయంగా కృషిచేస్తున్నారని గ్రామస్థులు కొనియాడారు. సంక్రాంతి పండుగ శుభసందర్భంగా సర్పంచ్‌కు శుభాకాంక్షలు తెలిపారు గ్రామంలో ప్రతి వీధిలో చివరి గడప వరకు పంచాయితీ పరిధిలోని వీధి లైట్ల ద్వారా కాంతులు విరజిమ్మేలా ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకుంటూ గ్రామ ప్రజల సంక్షేమే ధ్యేయంగా సర్పంచ్ ఉశేన్‌బి గుర్రప్ప మరియు పంచాయితీ సెక్రెటరీ మనోహర్, వంకదార సుబ్బ సత్యనారాయణ కృషిచేస్తారని తెలిపారు.

# వెంగల్‌రెడ్డిపేటలో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు

**బండిఆత్మకూరు, జనవరి 12, ప్రభాతవార్త:** మండలంలోని వెంగల్‌రెడ్డి పేట గ్రామంలో సర్పంచ్ పల్లెనాగమణి ఆధ్వర్యంలో పారిశుద్ధ్య పనులు ఆదివారం చేపట్టారు. గ్రామంలో పారిశుద్ధ్య పనులు చేపట్టి మురుకాల్వను శుభ్రం చేయించి ప్రధాన కూడళ్లల్లో బ్లీచింగ్ చల్లడం, వీధుల్లో దోమలు వ్యాప్తి చెందకుండా ఫాగింగ్ చేయించారు. రోడ్లుకు ఇరువైపుల పిచ్చిమొక్కలను తొలగించి ట్రాక్టర్ సహాయంతో దూరప్రాంతాలకు తరలించారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ చెత్తను మురుగుకాల్వల్లో వేయకుండా రోడ్ల వెంట వేయకుండా చెత్తబండ్లలోనే వేయాలన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని వీధిలైట్లు అమర్చారు. ఈకార్యక్రమంలో వైసీపీ నాయకులు పల్లె సోమశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

# కష్టపడి కాకుండా ఇష్టంతోనే చదవాలి

**- విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలి**

**- వన్ టౌన్ సీఐ శ్రీరామ్**



**ఆదోనిలీగల్, జనవరి12, ప్రభాతవార్త;** విద్యార్థులు చదువులో కష్టపడికాకుండా ఇష్టంతోనే చదివినప్పుడు బంగారు భవిష్యత్ సాధ్యమవుతుందని ఆదోని వనన్‌టౌన్ సీఐ శ్రీరామ్ పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని జేబీ ఫంక్షన్ హాల్‌లో సమీపాన ఉన్న హరి నవోదయ కోచింగ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి సీఐ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఇటీవల ఏర్పాటు చేసిన ఉచిత నవోదయ కోచింగ్ ఎంట్రాన్స్ పరీక్షల్లో తెలియని విద్యార్థులకు కోచింగ్ సెంటర్ అధినేత హరికృష్ణ ఆధ్వర్యంలో ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. దాత డాక్టర్ బారికి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ముఖ్యంగా విజేతలైన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను సీఐ చేతులమీదుగా అందజేశారు. అనంతరం సీఐ శ్రీరామ్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుల్లో ఇష్టంతోనే చదవాలని, ఇష్టంతో పాటు కష్టం కూడా ఉండాలని సూచించారు. పోటీ ప్రపంచం ఉన్న నేపథ్యంలో విద్యార్థులు వారివారి భవిష్యత్‌లను ఎంచుకోవాలంటే చదువు అత్యంత అవసరమన్నారు. తల్లిదండ్రులు మీపై ఉన్న నమ్మకాన్ని వమ్ము చేయకూడదని సూచించారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ శోభ రమేష్, కోచింగ్ సెంటర్ గౌరవ సలహాదారుడు నరసింహ, మునిస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ దేశాలకు ఆదర్శప్రాయుడు స్వామివివేకానంద

**- ఘనంగా స్వామివివేకానంద జయంతి వేడుకలు**

**- సీనియర్ న్యాయవాదులు నెట్టెకంటయ్య, యువ సంకల్ప అధ్యక్షులు బి.వీరేష్**



**ఆదోనిలీగల్, జనవరి12, ప్రభాతవార్త;** ప్రపంచ దేశాలకు స్వామి వివేకానంద ఆదర్శప్రాయుడని సీనియర్ న్యాయవాదులు నెట్టెకంటయ్య, యువ సంకల్ప అధ్యక్షులు బి.వీరేష్ అన్నారు. ఈ మేరకు ఆదివారం ఆదోనిలోని రెవెన్యూ భవన్‌లో స్వామివివేకానంద జయంతి సందర్భంగా యువ సంకల్పం ఆధ్వర్యంలో స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా యువ సంకల్ప అధ్యక్షులు బి.వీరేష్ మాట్లాడుతూ యువత దేశశనికి వెన్నెముకలాంటి వారన్నారు. యువత చెడు మార్గాల్లో వెళ్లకుండా మంచి మార్గాన్ని ఎంచుకుని దేశాభివృద్ధికి తోడ్పాటునందించాలన్నారు. అలాగే స్వామి వివేకానందుడు చికాగో సమావేశంలో యువత మేలుకో.... అనే సందేశాన్ని ఇచ్చి యువతను మేల్కొలిపారని గుర్తు చేశారు. యువత చేతుల్లోనే దేశ భవిష్యత్ ఉందని, యువత కష్టపడి పని చేయాలన్నారు. యువకుల్లో ఉండే శక్తి సామర్థ్యాలను, మేధస్సు గురించి చాటి చెప్పిన మహానుభావుడు స్వామి వివేకానంద అని చెప్పారు. ప్రతిఒక్కరూ స్వామి వివేకానందుడిని ఆదర్శంగా తీసుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా స్వామి వివేకానందుడి సేవలను వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో యువ సంకల్పం సభ్యులు ఈరప్ప, రామ్ నెట్ కమ్ వీరేష్, కళ్యాణ్, సీనియర్ న్యాయవాదులు భాస్కర్‌రెడ్డి, సోమశేఖర్, వెంకటేశ్వర్లు, రామలింగ, రామంజి, రఘు, సంజీవరెడ్డి, లక్ష్మికాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి పండుగను సంతోషకర వాతావరణంలో జరుపుకోవాలి-వెల్దుర్తి ఎస్సై జి.అశోక్

**వెల్దుర్తి, జనవరి12, ప్రభాతవార్త;** సంక్రాంతి పండుగను ప్రజలు సంతోషకర వాతావారణంలో జరుపుకోవాలని వెల్దుర్తి ఎస్సై జి.అశోక్ సూచించారు.ఈ సందర్భంగా స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఆదివారం ఆయన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ మండల పరిధిలోని ప్రజలు రాబోవు సంక్రాంతి పండుగ పేరుతో కోడిపందెలు,పేకాట,అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించరాదన్నారు.అలా కాదని నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.సాంప్రాదాయ క్రీడల పేరుతో అసాంఘిక కార్యకలాపాలకు ఎవ్వరు పాల్పడరాదన్నారు.గతంలో కోడిపందెలు,పేకాట ఆడిన వారిపై గట్టి పోలీస్‌నిఘా ఉంచామన్నారు.ఈ విషయంలో కేసులు నమోదు అయితే వారికి ఉద్యోగ అవకాశాలు,విదేశాలకు వెళ్లేందుకు పాస్‌పోర్టు వంటివి మంజూరు చేయుటకు వీలుకాదన్నారు.గ్రామాల్లో మద్యం అమ్మడం,బెల్టుషాపులు నిర్వహించడం,నాటుసారా తయారు చేయడం,అమ్మడం వంటి కార్యకలాపాలాకు ఎవరైనా పాల్పడితే వదిలే ప్రసక్తే లేదన్నారు.వారిపై పి.డి.ఆక్ట్ ప్రకారంకఠిన చర్యలు తీసుకుంటామన్నారు.పండుగ వేళల్లో గొడవలకు దిగితే రౌడీషీట్లు తెరవబడునన్నారు.పండుగలకు వేరే గ్రామాలకు వెళ్లే వారు విలువైన వస్తువులు,నగదు,నగలు సురక్షితంగా ఉంచుకోవాలన్నారు.ఎక్కువ రోజులు మీరు ఊర్లకు వెళితే తమకు సమాచారం ఇవ్వాలని కోరారు.వారి ఇళ్లపై గస్తీ పోలీసులతో నిఘా ఏర్పాటుచేస్తామన్నారు.తమ సొంత వాహనాల్లో ఊర్లకు వెళ్లే వారు తగిన జాగ్రత్తలు పాటిస్తూ గమ్యస్థానాలకు సురక్షితంగా చేరుకోవాలన్నారు.

# 14న అంతరాష్ట్రస్థాయి పాలబండ పోటీలు

**కొత్తపల్లె, జనవరి 12, ప్రభాతవార్త:** మండల కేంద్రం కొత్తపల్లెలో వెలసిన శ్రీపార్వతీ సమేత తాండవ మల్లేశ్వరస్వామి తిరునాల సందర్భంగా పాలబండ (6.6 పండ్లలోపు) పోటీలను ఈనెల 14న నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఆదివారం తెలిపారు. ఈ బండలాగుడు పోటీల్లో పండ్ల వరస 6, 6 పండ్ల లోపు వృషభాలు మాత్రమే పాల్గొనాలన్నారు. ఇందులో పాల్గొన్నదలిచిన వృషభాల యజమానులు 14న ఉదయం రూ.500 ప్రవేశరుసుం చెల్లించి పేరు నమోదుచేసుకోవాలని తెలిపారు. మొదటి బహుమతి దాత కొత్తపల్లె ట్రాక్టర్స్ రైతు సోదరులు రూ.30 వేలు, రెండవ బహుమతి దాత సంగయ్య రూ.20 వేలు, మూడవ బహుమతి జిఎం అగ్రో ఏజెన్సీ, స్వరాజ్ ట్రాక్టర్ షోరూం రూ.15 వేలు ఇవ్వనున్నట్లు తెలిపారు. వీరితో పాటు నాల్గవ బహుమతి దాత గున్నంపల్లి వాసుదేవరెడ్డి, పురుశోత్తమ్‌రెడ్డిలు రూ.10 వేలు, ఐదవ బహుమతి పాలెం రామలింగారెడ్డి రూ.8 వేలు, 6వ బహుమతి సోముల గంగాధర్‌రెడ్డి, పుష్కర ఏజెన్సీ రూ.5 వేలు, 7వ బహుమతి రూ.3 వేలు, గ్రామ కమిటీ, 8వ బహుమతి గ్రామ కమిటీ 2 వేలు ఇవ్వనున్నారని పేర్కొన్నారు. పూర్తి వివరాల కోసం 7093873824, 8247224985 సంప్రదించాలని వారు తెలిపారు.

# ఘనంగా పూర్వపు విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**రుద్రవరం, జనవరి 12, ప్రభాతవార్త:** మండల కేంద్రం రుద్రవరంలోని శ్రీవాసవీ కన్యకాప రమేశ్వరీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1999-2000 సంవత్సరం 10వ తరగతి పూర్తి చేసిన పూర్వపు విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థిని విద్యార్థులు సుమారు 25 సంవత్సరాల తరువాత మళ్లీ ఇలా కలుసుకొని తమకు విద్యాబుద్దులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. మళ్లి ఇన్నిరోజుల తరువాత ఇలా కలుసుకోవడం చాల సంతోషంగా ఉందని ఉపాధ్యాయులు విద్యార్థులు తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు సాహెబ్ ఉశేన్ (రిటైర్డు ఎంఈఓ) సుబ్బరాయుడు, నాగరాజు, మహబూబ్ సాహెబ్, పాఠశాల ప్రస్తు ప్రధానోపాధ్యాయులు సుబ్బరాయుడు, సుబ్బరత్నం, మరియు విద్యార్థిని విద్యార్థులు వారి కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. ఈసందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ దేవాలయంలోకి హిందువులు మాత్రమే వెళ్తారు. చర్చిలోకి క్రైస్తవులు మాత్రమే వెళ్తారు. మసీదులోకి ముస్లీంలు మాత్రమే వెళ్తారు కానీ ఎందరో మహానుభావులను రాజకీయ సంపన్నులను ప్రభుత్వ అధికారులను రైతులను, వ్యాపారస్థులను, పారిశ్రామికవేత్తలను ఇలా ఒకరా ఇద్దరా ఎంతో మందిని వారి ఉన్నత శిఖరాలకు చేర్చడానికి దోహదపడిన మొదటి అడుగే పాఠశాల అని వారు కొనియాడారు. మనమందరం అభివృద్ధి చెందడంలోమొదటి పాత్ర గురువులదే అని స్మరించుకున్నారు.

# ఛోరి కేసులో నిందితుడు అరెస్టు - రిమాండ్‌కు తరలింపు

**పాములపాడు, జనవరి 12, ప్రభాతవార్త:** పాములపాడు మండలంలోని యర్రగూడూరు గ్రామంలో సుంకులమ్మ గుడి యందు ఈనెల 8న అర్ధరాత్రి జరిగిన చోరీలో హుండిలోని రూ.15 వేలు అపహరణకు గురయింది. ఈహుండిలోని డబ్బును ఆత్మకూరు పట్టణానికి చెందిన షేక్ ఖాదర్ బాష అనే వ్యక్తి చోరికి పాల్పడ్డారు. భానుముక్కల మలుపు వద్ద అనుమానస్పదంగా సంచరిస్తున్నట్లు రాబడిన సమాచారం మేరకు పాములపాడు ఎస్ఐ సురేష్‌కుమార్ నిందితున్ని పట్టుకొని అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించడం జరిగింది. నిందితుని వద్ద నుంచి రూ.15,200లు రికవరి చేయడం జరిగింది.

# పెద్దకడుబూరు సహకార సంఘం అధ్యక్షులుగా మీసేవ అంజినేయులు

**:- డైరెక్టర్లుగా ఎంజి నరసన్న,కలగట్ల లక్ష్మన్న,నాగరాజు..?**

**పెద్దకడుబూరు,జనవరి 12,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ సహకార పరపతి సంఘంలో అధ్యక్ష,డైరెక్టర్లను నామినేటెడ్ పోస్టుల ద్వారా భర్తీ చేసేందుకు కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగానే ఆయా నియోజకవర్గాల ఇంచార్జ్‌లు,మండల నాయకుల ద్వారా సహకార సంఘం అధ్యక్షులు,డైరెక్టర్లుగా ఎన్నుకునే వారి పేర్లను ప్రభుత్వానికి పంపాలని ఆదేశించడంతో సహకార సంఘం అధికారులు నామినేటెడ్ పోస్టుల చెందిన ఎంజి నరసన్న,కలగట్ల లక్ష్మన్న,పెద్దకడుబూరు గ్రామానికి చెందిన టైలర్ నాగరాజులు సహకార సంఘం కార్యాలయంలో దరఖాస్తులు అందచేశారు. దీంతో సంక్రాంతి పండుగ తర్వాత వీరిపేర్లను ప్రభుత్వం అధికారికంగా ప్రకటించే అవకాశం ఉందని గ్రామంలో పలువురు చర్చించుకుంటున్నారు. నామినేటెడ్ పోస్టుల ద్వారా కానీ ఎన్నికల ద్వారా కానీ ప్రభుత్వం ఎలా ఎన్నుకుంటే అలా ప్రక్రియ పూర్తి చేసేందుకు సహకార సంఘం అధికారులు సిద్దమయ్యారు.

# రోడ్డు ప్రమాదంలో మాజీ జడ్పీటిసి చాంద్‌బాషా మృతి

ఆళ్లగడ్డ, జనవరి 12, ప్రభాతవార్త: ఆళ్లగడ్డ మండలం కోటకందుకూరు గ్రామంలో టిడిపి అనుచరుడు మాజీ జడ్పీటిసి చాంద్‌బాషా ఆదివారం రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. ఆళ్లగడ్డ నుండి తమ సొంత గ్రామమై కోటకందుకూరుకు బైక్‌పై వెళ్తుండగా నేషనల్ హైవే రహదారిపై పిరమిడ్ ధ్యానకేంద్రం వద్ద వెనుకవైపు నుండి ఆర్టీసి బస్సు ఢీకొట్టడంతో తీవ్రగాయాలపాలయ్యారు. 108 అంబులెన్స్‌లో ఆళ్లగడ్డ ప్రభుత్వాసుపత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. పోలీసులు పంచనామా కార్యక్రమం నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని అప్పగించారు. టిడిపి అనుచరుడైన మృతుడు మాజీ జడ్పీటిసి సుద్దపల్లె చాంద్‌బాషా మృతదేహాన్ని చూసేందుకు టిడిపి నాయకులు, కార్యకర్తలు బంధువులు, మిత్రులు, పెద్ద ఎత్తున తరలివచ్చారు.

# ఘనంగా వివేకానందుని జయంతి



**ఆళ్లగడ్డ, జనవరి 12, ప్రభాతవార్త:** శిరివెళ్ళ మండల కేంద్రం శివాలయంలో స్వామి వివేకానంద జయంతి కార్యక్రమాన్ని మండల సమరత సేవా ఫౌండేషన్ సహ కన్వీనర్ మంగలి బాల వెంకట రమణ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతిని జాతీయ యువజన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈసందరర్భంగా ఆయన మాట్లాడుతూ మన తెలుగు జాతీయ సంస్కృతికి ఔనత్యాన్ని దేశ మరియు ప్రపంచ నలుమూలల వ్యాపింపచేసిన మహానేత స్వామి వివేకానంద అని నేటి యువత ఆయనను ఆదర్శంగా తీసుకోని ఆయన అడుగుజాడల్లో నడవాలని సూచించారు. దేశం సుభిక్షంగా ఉండాలంటే బలంగా ఉండాలంటే ముఖ్యంగా యువత ధృడంగా, ఆరోగ్యంగా ఉంటూ నవసమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషించాలని కోరారు. ఈకార్యక్రమంలో శిరివెళ్ళ గ్రామ పెద్దలు బోయ పెద్ద కులాయప్ప, విజేయుడు, జి తానేషా, ఎస్ నరసయ్య, బి సంటెన్న, యు రామసుబ్బయ్య, సి వెంకటేశ్వర్లు, సి శ్రీనివాసులు పాల్గొన్నారు.

# బకాయిలు విడుదలలో ఏపీ ఎన్జీవోస్ రాష్ట్ర నాయకుల కృషి ఎంతో ఉంది

**ఆళ్లగడ్డ, జనవరి 12, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుస్థుల, ఉపాధ్యాయులకు రావాల్సిన బకాయిలు ప్రభుత్వం విడుదల చేయడంలో ఏపీ ఎన్‌జిఒస్ రాష్ట్ర అధ్యక్షులు కెవి శివారెడ్డి, ప్రధాన కార్యదర్శి అలపర్తి విద్యాసాగర్ కృషి ఎంతో ఉందని రాష్ట్ర సహ అధ్యక్షులు వంగల దస్తగిరిరెడ్డి అన్నారు. ఆదివారం తమ కార్యాలయంలో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పె సందర్భంలో ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. స్పందించిన ముఖ్యమంత్రి త్వరలో ఉద్యోగులకు రావాల్సిన బకాయిలు వారి సమస్యలు కూడ నేరవేరుస్తామని హామి ఇచ్చారు. ఎన్జీవోస్ నాయకులకు చెప్పిన విధంగా రూ.1300 కోట్లు బకాయిలు చెల్లించి ఉద్యోగు ఆత్మ ధైర్యాన్ని పెంపొందించి చంద్రబాబునాయుడు అని కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు, కార్మికులకు పెన్షన్లకు రావాల్సిన డిఏ, క్యాంటం పెన్షన్ వెంటనే చెల్లించేవిధంగా 12 పిఆర్సీ ఏర్పాటు చంద్రబాబునాయుడు చర్యలు తీసుకోవాలని ఏపీ ఎన్జీవోస్, జేఏసి కోరుకుంటున్నామని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో ఆళ్లగడ్డ తాలూక ఏపీ ఎన్జీవోస్ అధ్యక్షులు కార్యదర్శి నాగార్జున్‌రెడ్డి, శివరామలింగారెడ్డి, రామచంద్రుడు, శివచంద్రారెడ్డి, లక్ష్మణ్, శ్రీదర్, ఆళ్లగడ్డ తాలూక ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు

**వెలుగోడు, జనవరి 12, ప్రభాతవార్త:** వెలుగోడు పట్టణంలోని ఎబివిపి కార్యాలయంలో ఆదివారం స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎబివిపి నంద్యాల జిల్లా ప్రముఖ్ అన్నెం పార్థసారథిరెడ్డితో పాటు పలువురు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి వివేకానంద గురువు అదేశాల మేరకు ఆమెరికా ఇంగ్లాడ్‌లలో యోగ వేదాంత శాస్త్రాలను తమ ఉపన్యాసం, వాదం ద్వారా పరిచయం చేసిన ఖ్యాతి ఆయనకే దక్కిందన్నారు. ఆయన తిరిగి భారతదేశానికి వచ్చి రామకృష్ణ మఠాన్ని స్థాపించి దీని ద్వారా భారత యువతకు దిశ నిర్దేశం చేశారన్నారు. ఈయన జన్మదినాన్ని జాతీయ యువజన దినోత్సవంగా భారత ప్రభుత్వం ప్రకటించిందన్నారు. భయపడకు నీవు ఎన్నిసార్లు పరాజయం పొందావో అలోచించకు, లెక్కచేయకు మనం పుట్టినప్పటి నుండి మనల్ని ఏవరు వచ్చిచుశారో తెలియదు కాబట్టి మనం బ్రతికి ఉన్నప్పుడు మనతో ఉన్నవారిని మనసారా ప్రేమించండి అప్యాయత అనురాగాలను పంచండి. మనమరణించి కూడ జీవించేలా మానత్వాన్ని చాటండి ఓ యువత మేలుకో అంటూ కోట్లాది భారతీయులకు స్ఫూర్తి ప్రధాత అయ్యారు. ఈకార్య క్రమంలో ఎబివిపి, అపాస్, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 15 నుంచి యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి పార్వేట



**బనగానపల్లె, జనవరి12, ప్రభాతవార్త:** ఎర్రమల్ల కొండల్లో పర్వత సానువుల మధ్య వెలసిన గర్భాలయంలో నిత్యం విశేష అలంకారాలతో అభిషేకాలతో పూజలందుకునే మండలంలోని యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి దంపతులు మకర సంక్రాంతి రోజున ఉత్సవమూర్తుల రూపంలో బుధవారం కొండ దిగి రానున్నారు. మాఘమాసంలో మహాశివరాత్రి పండుగ రోజున జరిగే తమ కళ్యాణం తిలకించేందుకు తాము నిత్యం ఆరాధించే పాతపాడు, మీరాపురం, సాదుకొట్టం, మాదాసుపల్లె, యాగంటిపల్లె గ్రామాల ప్రజలను పెళ్లికి ఆహ్వానిస్తూ ప్రతి ఏటా సంక్రాంతి పండుగ రోజున పార్వేట పేరిట కొండదిగి పల్లకోత్సవంలో ఆయా గ్రామాలకు వెళ్లడం అనాదిగా వస్తున్న సాంప్రదాయం. తమ వివాహా వేడుకలకు ఆదిదంపతులు ప్రజలను నేరుగా కలిసి రారండోయ్ మా పెళ్లి వేడులకు అంటూ ఆహ్వానిస్తూ స్వయంగా కొండదిగి రావడాన్ని ఈ ప్రాంత ప్రజలు అదృష్టంగా భావిస్తారు. అలాగే గ్రామస్తులు కూడా జగన్మాత ఉమాదేవిని సాక్షాత్తూ తమ ఇంటి ఆడపడుచుగా భావిస్తు పార్వేటగా పల్లకిలో వచ్చే ఆదిదంపతుల రాకను గ్రామోత్సవం పేరిట అత్యంత వేడుకగా జరుపుకుంటారు. మకర సంక్రాతి రోజు వేకువజామున గర్భగుడిలో స్వయంభుగా విగ్రహ రూపంలో వెలసిన ఉమామహేశ్వరస్వామికి ఆలయ ప్రధాన అర్చకుడు మహేష్ శర్మ ఆధ్వర్యంలో స్వామి ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు చేస్తారు. అనంతరం దేవస్థానం ఈవో, ఆలయ సిబ్బంది, యాగంటి ఆయకట్టు గ్రామాల ప్రజలు, భక్తులు పల్లకిని ఓంకార నాదాలు మిన్నంటగా మంగళవాయిద్యాలతో కొండ పై నుంచి కిందకు తీసుకువచ్చి ఆయకట్టు గ్రామంలో రెండు రోజులపాటు గ్రామోత్సవం నిర్వహిస్తారు. గ్రామాల్లో పార్వేట ముగిశాక ఉత్సవ మూర్తుల పల్లకి మళ్లీ యాగంటి క్షేత్రానికి చేరుకోవడంతో రెండు రోజుల పార్వేట కార్యక్రమం ముగుస్తుంది. గ్రామాల్లోకి స్వామి పల్లకి రాగానే ఆయా గ్రామాల ప్రజలు పల్లకిలో కొలువైన ఆదిదంపతులకు పూజలు చేసి మొక్కులు సమర్పించుకుని ఎంతో వేడుకగా సంబరాలు చేసుకుంటారు.

# పండగ ఆఫర్ అని మెసేజ్ వస్తే స్పందించొద్దు....

**- సైబర్ నేరాల బారిన పడకుండా ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి**

**- ఎస్ఐ చంద్రహొలహర్వి,**

**హొలహర్వి,జనవరి12, ప్రభాతవార్త;** సైబర్ నేరగాళ్లు కొత్తగా పండగ ఆఫర్ అంటూ సెల్ ఫోన్‌లకు మెసేజ్‌లు పెడితే నమ్మొద్దని హొలహర్వి ఎస్ఐ చంద్ర ప్రజలకు సూచించారు. ఆదివారం ఆయన స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సైబర్‌నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అపరిచిత వ్యక్తుల నుంచి ఫోన్ కాల్ వస్తే స్పందించవద్దన్నారు. అపరిచిత వ్యక్తులు ఫోన్ చేసి బ్యాంకు ఖాతా వివరాలు, ఆధార్ కార్డు వివరాలు అడిగితే ఇవ్వొద్దని సూచించారు. బ్యాంకు ఖాతా వివరాలు, ఆధార్‌కార్డు వివరాలు ఇవ్వడం వల్ల సైబర్ నేరగాళ్లు మీ బ్యాంకు ఖాతాలో ఉన్న డబ్బులు దోచుకుంటారని తెలిపారు. మండలంలోని చాలా మంది సైబర్ నేరాలకు గురయ్యారన్నారు. సైబర్ నేరాలపై కేసులు కూడా నమోదు చేయడం జరిగిందన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి సైబర్ నేరాలకు మోసపోవద్దని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ చంద్రశేఖర్, హెడ్‌కానిస్టేబుల్ వీరారెడ్డి, పోలీసు సిబ్బంది శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటా కొత్త కాంతులు వెల్లివిరియాలి

**నగర ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన మేయర్, కమిషనర్**

**కర్నూలు మున్సిపల్, జనవరి 12, ప్రభాతవార్త:** నగర ప్రజలకు నగరపాలక మేయర్ బి వై రామయ్య,కమిషనర్ ఎస్‌రవీంద్రబాబు ఆదివారం సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. పాత నిర్బంధపు చీకట్లను రూపుమాపే కొత్త కాంతుల ఇంటింటా వెల్లివిరియాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. భాగ్యాలను అందించే బోగీ, కొత్త కాంతులు తెచ్చే సంక్రాంతి, కనుమ పండుగలను నగర ప్రజలు ఆనందంగా జరుపుకోవాలని మేయర్, కమిషనర్‌లు అన్నారు.

# కురువల సమస్యలపరిష్కారానికి కృషిచేస్తా

**కర్నూలు హాస్పిటల్, జనవరి 12, ప్రభాతవార్త:** కురువ కులస్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తనవంతు కృషిచేస్తానని ఎంపీ బస్తీపాటి నాగరాజు పేర్కొన్నారు. నగరంలోని ఎంపీ కార్యాలయంలో కల్లూరు మండలం కురువ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయన అవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కురవ సామాజిక వర్గానికిచెందిన తాను ఎంపీగా పోటీచేసిన సమయంలో కరువులందరు పార్టీలకతీతంగా ఏకతాటిపైకి వచ్చి తన విజయానికి ఎంతగానో శ్రమించారన్నారు. కుల బాంధవులందరికి ఎప్పటికి రుణపడి ఉంటానన్న ఆయన పార్లమెంటులో కురువల సమస్యలపై గళం విప్పుతానన్నారు. ఇక కరువల రాజకీయంగా ఎదగాలని ప్రతి ఎన్నికల్లోపోటీచేసి తమ సత్తా చాటాలని ఎంపీ పిలుపునిచ్చారు. అనంతరం ఎంపీ నాగరాజును కురవ సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి కర్నూలు జిల్లా గొర్రెలపెంపకం దార్ల సహకార సంఘం అధ్యక్షుడు శ్రీనివాసులు కల్లూరు మండల కురవ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# అనుమానస్పదంగా మహిళ మృతి

**మద్దికెర,జనవరి 12,ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఎం అగ్రహారం గ్రామంలో ఆదివారం అనుమానస్పదంగా లక్ష్మిదేవి(50)అనే మహిళ మృతి చెందడం జరిగింది. అనుమానస్పదంగా మృతిచెందడంతో అనంతపురం జిల్లా గుంతకల్లు ప్రభుత్వ ఆసుపత్రి నందు పోస్టమార్టం నిర్వహించినట్లు పత్తికొండ రూరల్ సిఐ పులిశేఖర్ తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి ఇది హత్య..ఆత్మహత్య..అని దర్యాప్తు చేయనున్నట్లు ఆయన తెలిపారు.

# తిరుపతి ఘటనపై న్యాయ విచారణ జరిపించాలి..!

**:- ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి**

**ఆలూరు,జనవరి 12,ప్రభాతవార్త:** తిరుపతి ఘటనపై న్యాయ విచారణ జరిపించాలని ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి అన్నారు. ఆదివారం స్థానిక వైసిపి కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ వైకుంఠ ఏకాదశి దర్శనం టోకెన్ల కోసం వచ్చిన భక్తులు తొక్కిసలాటలో ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని జరిగిన ఘటనపై న్యాయ విచారణ జరిపించాలన్నారు. మృతుల కుటుంబాలకు వైసిపి పార్టీ తరుపున ప్రగాఢ సానుభూతిని,సంతాపాన్ని తెలియజేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం చరిత్రలో తొలిసారి విషాద సంఘటన అని అధికారులు ముందస్తు చర్యలు తీసుకోకపోవడం ఈ ఘటనకు కారణమన్నారు. మృతుల కుటుంబాలకు రూ.25లక్షలు పరిహారం చెల్లించి చేతులు దులుపుకోవడం అన్యాయమని ఒక్కో కుటుంబానికి రూ.కోటి నష్ట పరిహారం,వారి ఇంట్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ప్రభుత్వం ప్రకటించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లక్షలాది మంది భక్తులు వస్తారని తెలిసి కూడా కనీస ఏర్పాట్లు చేయకపోవడం పాలన యంత్రాంగం వైఫల్యానికి నిదర్శనమన్నారు.

# వివేకానందుడి స్ఫూర్తితో యువత దేశాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలి



**నంద్యాల టెక్కె, 12 జనవరి, ప్రభాతవార్త:** స్వామి వివేకానంద స్ఫూర్తితో యువత ఆదర్శవంతమైన సమాజ నిర్మాణంలో, దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని డాక్టర్ రవికృష్ణ, డా.రామకృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని నిర్వహించే యువజన ఉత్సవాల్లో భాగంగా కళారాధన సాంస్కృతిక సంస్థ, నంద్యాల ఐఎంఏ, లయన్స్‌క్లబ్, రోటరీక్లబ్ సంయుక్త నిర్వహణలో ఆదివారం నంద్యాల పట్టణంలోని రామకృష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో వివేకానందుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం శృతిసాగరం దేశభక్తి గీతాల ఆడియో ఆల్బమ్‌ను ఆవిష్కరించారు. కళారాధన అధ్యక్షులు, నంద్యాల ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ సి.మధుసూదన్‌రావు అధ్యక్షతన మాతృభాష పరిరక్షణ సమితి కార్యదర్శి అన్నెం శ్రీనివాసరెడ్డి నిర్వహణలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ఐఎంఏ మాజీ అధ్యక్షులు, కళారాధన ప్రధాన కార్యదర్శి డాక్టర్ జి.రవికృష్ణ, రామకృష్ణ విద్యాసంస్థల ఛైర్మెన్ డా.జి.రామకృష్ణారెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని శృతిసాగరం దేశభక్తి గీతాల ఆడియో ఆల్బంను విడుదల చేశారు. ఈసందర్భంగా అతిథులు మాట్లాడుతూ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత వైవీఎస్.నారాయణరెడ్డి రచించిన గీతాలను అంధత్వం అధిగమించి ప్రభుత్వ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న పవన పుత్రారెడ్డి, వెంకటేశ్వరరెడ్డిలు సంగీత దర్శకత్వం వహించి చక్కటి బాణీలతో శ్రోతలను అలరించేలా గానం చేశారన్నారు. ఈ ఆడియోను వివేకానంద జయంతి రోజున, అంధుల లిపి రూపకర్త లూయిస్ బ్రెయిలీ జయంతి వారోత్సవాల్లో భాగంగా విడుదల చేయడం అభినందనీయమన్నారు. ఈకార్యక్రమంలో శాంతినికేతన్ విద్యాసంస్థల ఛైర్మన్ సుధాకర్, లయన్స్‌క్లబ్, రోటరీక్లబ్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వివేకానందకి ఘన నివాళులు..!



**ఆదోని, జనవరి 12, ప్రభాతవార్త:** జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా ఎస్ఎఫ్ఐ,డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని సిఐటియు కార్యాలయంలో స్వామి వివేకానందకి ఘన నివాళులర్పించారు. ముందుగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు,డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు వీరేష్,నాగరాజులు మాట్లాడుతూ స్వామి వివేకానంద 1862,జనవరి 12న జన్మించారన్నారు. దేశంలో మతం పేరుతో ప్రజల మధ్య చిచ్చు పెడుతున్నారని అలాంటి వారికి స్వామి వివేకానంద బోధనలను స్ఫూర్తిగా తీసుకుని ప్రజల మధ్య ఐక్యతను నింపాలన్నారు. దేశంలో భిన్నత్వంలో ఏకత్వాన్ని ప్రతిబింబించేలా ప్రజలందరు కలిసిమెలసి జీవించాలని మతోన్మాదులు రెచ్చగొట్టే ప్రసంగాలలోకెళ్లి ప్రజల మధ్య చిచ్చుపెట్టే వారి మధ్య జాగ్రత్తగా ఉండాలని పిలుపునిచ్చారు. అన్ని మతాలలోని సారం ఒకటే ఏ ధర్మాన్ని ఇతర ధర్మాలు విమర్శించకూడదన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు భరత్ కుమార్,నాగరాజు,సంజయ్, వెంకట్,సంతోష్,ఉత్తేజ్,రవితేజ,డివైఎఫ్ఐ నాయకులు వెంకటేశులు,సతీష్‌కుమార్,పవన్ తదితరులు పాల్గొన్నారు.యువ సంకల్పం ఆధ్వర్యంలో: యువ సంకల్పం ఆధ్వర్యంలో ఆదివారం స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. న్యాయవాదులు వీరేష్,నెట్టికంటయ్యలు స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అలాగే కేక్‌కట్ చేసి అందరికి పంచిపెట్టారు. యువ సంకల్పం అధ్యక్షులు వీరేష్ మాట్లాడుతూ ప్రపంచ దేశాలకు ఆదర్శప్రాయుడు స్వామి వివేకానంద అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది విజయభాస్కర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి,సోమశేఖర్, రామలింగ, రామాంజి, రఘు,లక్ష్మీకాంత్,యువ స్పందన సభ్యులు రాంనెట్‌కాం వీరేష్,కళ్యాణ్,తదితరులు పాల్గొన్నారు.

## వెంకటరత్నంకు ఘన నివాళి



**వెలుగోడు, జనవరి 12, ప్రభాతవార్త:** వెలుగోడు మండల యుటిఎఫ్ కార్యాలయంలో ఐక్య ఉపాధ్యాయ పత్రిక సంపాదకుడు మేనేని వెంకటరత్నంకు ఘన నివాళ్లు అర్పించారు ఈయన వర్థంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీనివాసులు, జాకీర్ ఉశేన్, రాష్ట్ర కౌన్సిలర్ నాగస్వామి నాయక్‌లు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1975లో వెంకటరత్నం ఐక్య ఉపాధ్యాయ పత్రిక ప్రారంభించి ఉపాధ్యాయుల మరియు విద్యారంగంలో ఎదుర్కొంటున్న సమస్యలన్ని ఎత్తిచూపేందుకు సామాజిక స్పృహను పెంచేందుకు కృషిచేశారన్నారు. ఈయన తుదిశ్వాస విడిచేవరకు ఉపాధ్యాయుల సంక్షేమం కోసం వారు ఎదుర్కొంటున్న సమస్యలు ఐక్య ఉపాధ్యాయ పత్రిక ద్వారా ప్రభుత్వాలకు తెలియజేసి ఉపాధ్యాయ విద్యార్థుల అభివృద్ధికి ఎంతగానో దోహదపడ్డారన్నారు. ఈకార్యక్రమంలో సీనియర్ కామ్రేడ్ రామకృష్ణ, కోశాధికారులు సుబ్రమణ్యం, రఫీ, కోటయ్యలు పాల్గొన్నారు.

## దేశ భవిష్యత్తు యువత ప్రవర్తన మీదే



**కర్నూలు విద్య, జనవరి 12ప్రభాతవార్త:** మంచి వ్యక్తిత్వాన్ని అలవర్చుకొని సమాజ పురోగతికి పాటుపడడమే స్వామి వివేకానందునికి సమర్పించే నిజమైన నివాళి అని రాయలసీమ యూనివర్శిటి ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డాక్టర్ పి నాగరాజు అన్నారు. వర్శిటి ఎన్ఎస్ఎస్ విభాగం అధ్వర్యంలో ఆదివారం స్వామి వివేకానందుని జయంతి పురస్కరించుకొని నిర్వహించిన జాతీయ యువజన దినోత్సవంలో వివేకానందుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. దేశ భవిష్యత్తు యువత ప్రవర్తన మీదే అధారపడి ఉంటుందన్నారు. విద్యార్థి దశ నుండే సమాజం పట్ల ప్రతిఒక్కరు బాధ్యతతో నడుచుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు, పరిశోధక విద్యార్థులు, వివిధ విభాగాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ యువజన నాయకుడి పట్ల ఇంత నిర్లక్ష్యమా



**కర్నూలు విద్య, జనవరి 12, ప్రభాతవార్త:** స్వామి వివేకానందు జయంతిని జాతీయ యువజన దినోత్సవాన్ని కర్నూలు జిల్లా నగర అధికారులు విస్మరించినట్లుగా కనిపిస్తోందని స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు విస్మయానికి గురయ్యారు. వివేకానందుని జయంతిని పురస్కరించుకొని వివేకానంద కూడలి వద్దకు చేరుకున్న స్వచ్ఛంద సంస్థల వారు ప్రజలు విస్మయానికి గురయ్యారు. అక్కడ చేసే పుష్పాలంకరణ వగైరా లేమి లేక విగ్రహం బోసిపోయింది. ఇతర నాయకుల జయంతి రోజుల్లో రహదారులకు అడ్డంగా పందిళ్లు వేసి అనేక హంగామా చేసే అధికారులు జాతీయ యువజన నాయకుడైన వివేకానందుడి పట్ల ఇంతనిర్లక్ష్యంగా ఎందుకున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు. సెట్కూరు అధికారి మాత్రమే అక్కడ కనిపించడం, అందరు వెళ్లిపోయాక నగరపాలక కమిషనర్ పూలదండ వేయడానికి రావడం ఇక్కడ కొసమెరుపు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**కర్నూలు విద్య, జనవరి 12, ప్రభాతవార్త:** కర్నూలునరగంలోని శ్రీరాంనగర్‌లోని ఎంహెచ్ అప్పా హైస్కూల్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈకార్యక్రమానికి అధ్యా పకులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులను సన్మానించి వారి యొక్క పూర్వ జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఈసందర్భంగా ప్రతి ఒక్కరు ప్రతి సంవత్సరం ఒకసారి ఈపూర్వ విద్యార్థుల సమ్మేళనం జరుపుకోవాలని ఆకాంక్షించారు. అధ్యాపకులు విద్యార్థులకు మంచి భవిష్యత్తు కొరకు ప్రయత్నించాలని చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకోవడం జరిగింది. ఈకార్యక్రమాన్ని అర్గనైజర్ హాజీ, మైపర్ ఫార్మసీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కాసర్ల సురేష్, రమేష్, నాగమద్దిలేటి, శోభ, సరళ, అరుణ తదితరులు పాల్గొన్నారు.

## యువత దేశానికి విలువైన సంపద



**కర్నూలు మున్సిపల్, జనవరి 12, ప్రభాతవార్త:** స్వామి వివేకానందుని మాటలు తారకమంత్రాలుగా భావించి స్వశక్తితో ఎదిగే ప్రయత్నం చేస్తే యువత దేశానికి విలువైన సంపదగా నిలుస్తారని నగరపాలక కమిషనర్ ఎస్ రవీంద్రబాబు అన్నారు. రాజ్‌విహార్ కూడలిలో ఉన్న వివేకానందుని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఏటా జనవరి 12న స్వామి వివేకానందుని జయంతిని నిర్వహించుకుంటామని అదేరోజు వివేకానందునికి యువతతో లోతైన అనుబంధం ఉన్నందున కేంద్ర ప్రభుత్వం జాతీయ యువజనదినోత్సవంగా ప్రకటించిందని తెలిపారు. యువతను సరైన మార్గంలో నడిపించేందుకు వివేకానందు ఎన్నో విజయరహస్యాలు అందరితో పంచుకున్నారన్నారు. దేశాభివృద్ధిలో యువత పాత్ర కీలకమని సూచించారు. యువత స్వామి వివేకానంద మార్గంలో పయనించి ఉన్నత లక్ష్యాలను అధిరోహించాలన్నారు. వివేకానందుని ఆలోచనలు, ఆశయాలను అనుసరించిన వారి వ్యక్తిత్వం కచ్చితంగా మారుతుందన్నారు.

## నాటుసారా స్థావరాలపై దాడులు



**కర్నూలు హాస్పిటల్, జనవరి 12, ప్రభాతవార్త:** డిప్యూటి కమిషనర్ అఫ్ ప్రొబిషన్ ఎక్సైజ్ పి శ్రీదేవి అదేశాల మేరకు కర్నూలు ఎక్సైజ్ సూపరింటెండెంట్ సుధీర్ బాబు అదేశాల మేరకు కర్నూలు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఉన్న నాటుసారా స్థావరాలపై ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ చంద్రహాస్ సిబ్బందితో పాటు ఈఎస్టిఎఫ్ ఇన్‌స్పెక్టర్ రాజేంద్రప్రసాద్ సిబ్బంది దాడులు నిర్వహించారు. ఈదాడుల్లో కొల్లపల్లి తాండ రహదారిలో ఒక ఆటో ఇద్దరు మనుష్యులు నాటుసారా తరలిస్తుండగా పట్టుబడడం జరిగింది. 20 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకొని కొల్లంపల్లి తాండకు చెందిన రామదాసును విచారిస్తున్నారు. రామకృష్ణ తండ్రి వెంకటేశ్వర్లు, వడ్డే రామకృష్ణ తండ్రి చిన్న తిరుపమన్న కొల్లంపల్లి తాండ ఉయ్యలవాడ మండలంగా తెలిపారు. వీరిని అదుపులోకి తీసుకొని ఆటోను సీజ్ చేయడం జరిగిందని ఎక్సైజ్ అధికారులు తెలిపారు. త్వరలో తెలుగు రామదాసును అదుపులోకి తీసుకోవడం జరుగుతుందన్నారు. దాడుల్లో ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ చంద్రహాస్, ఎస్ఐ రెహనా, సిబ్బంది రాజేంద్రప్రసాద్, ఇఎస్‌టిఎఫ్ సిఐ తేజ, ఎస్ఐ మరియు సిబ్బంది సాయిబాబాలు పాల్గొన్నారు

## నిరుద్యోగులను నట్టేట ముంచిన ప్రభుత్వాలు



**మంత్రాలయం, జనవరి 12, ప్రభాతవార్త:** కేంద్రంలోని ఎన్‌డిఏ ప్రభుత్వం, రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం నిరుద్యోగులను నట్టేట ముంచాయని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు రాజీవ్, రాజులు అన్నారు. ఆదివారం నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయంలో ఏఐవైఎఫ్ మండల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వాలు తీవ్రంగా విఫలమయ్యాయని విమర్శించారు. మెగా డిఎస్‌సి వాయిదా వేయడం దారుణమన్నారు. కావున ప్రభుత్వం వెంటనే మెగా డిఎస్‌సి నిర్వహించాలన్నారు. అనంతరం ఏఐవైఎఫ్ నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా చిన్న. ఉపాధ్యక్షులుగా విజయ్, జెర్మియా, కార్యదర్శిగా రాజు. సహాయకార్యదర్శులుగా వినేష్, థామస్, శ్రీధర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యులు భాస్కర్‌యాదవ్, ఏఐవైఎఫ్ నాయకులు జీవన్, నరసింహులు, భాష, ఈరన్న, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి



**దేవనకొండ, జనవరి 12, ప్రభాతవార్త:** ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఆటోవర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మధు, ఈశ్వర్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జె గణేష్, ఏఐటియుసి జిల్లా నాయకులు ఎం నరసారావులు డిమాండ్ చేశారు. ఆదివారం దేవనకొండ క్రాస్ రోడ్డు టర్నింగ్ నందు ఏఐటియుసి కార్యాలయంలో ఆటో వర్కర్స్ యూనియన్ మండల మహాసభ షేక్ బడేసాహెబ్ అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటో రవాణా రంగ కార్మికుల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. ఆటో నడుపుకుని జీవనం కొనసాగిస్తూ తమ కుటుంబాలను పోషించుకుంటున్న ఆటో కార్మికుల పట్ల పాలక ప్రభుత్వాలు నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తున్నాయన్నారు. ఆటో కార్మికుల జీవనోపాధి కోసం సంక్షేమ పథకాలు, బ్యాంకుల నందు రుణాలు ఇచ్చి ఆదుకోవాలన్నారు. ఆటో కార్మికుల సమస్యల పరిష్కారానికి భవిష్యత్తులో జరగబోయే జిల్లా, రాష్ట్ర, జాతీయ మహాసభలు వేదికగా భవిష్యత్తు కార్యక్రమాలు తీసుకుంటారని పేర్కొన్నారు. అనంతరం మండల కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా ఎం నరసరావు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా రాజన్న, మండల అధ్యక్షునిగా షేక్ బడేసాహెబ్, ఉపాధ్యక్షులుగా మల్లికార్జున, రాఘవేంద్ర, రంగయ్య, మండల కార్యదర్శిగా ఉప్పర మురళీ, సహాయ కార్యదర్శులుగా నరేష్, రామ్- లక్ష్మణ్, గోపాల్, కోశాధికారిగా దస్తగిరితో పాటు 32మంది కౌన్సిల్ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.

## ఆస్పరి వైసిపి మండల కన్వీనర్‌గా గూళ్యం బసవరాజు



**ఆస్పరి, జనవరి 12, ప్రభాతవార్త:** వైకాపా అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఆస్పరి వైసిపి మండల కన్వీనర్‌గా చిన్నహోతూరు గ్రామ వాసి గూళ్యం బసవరాజును నియమించారు. ఈ సందర్భంగా కన్వీనర్ బసవరాజు మాట్లాడుతూ ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి ఆధ్వర్యంలో మండలంలోని ప్రతి నాయకుడిని కలుపుకుని గ్రామ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేస్తానని తెలిపారు. పార్టీ స్థాపించినప్పటి నుంచి అభివృద్ధి కోసం కష్టపడి పనిచేయడంతో పార్టీ అధికారంలో ఉన్నప్పుడు సచివాలయ మండల కన్వీనర్‌గా పనిచేశానన్నారు. తమపై నమ్మకంతో మళ్లీ పార్టీ మండల కన్వీనర్‌గా బాధ్యతలు అప్పగించారన్నారు. తమను వైసిపి మండల కన్వీనర్‌గా ప్రకటించడం పట్ల ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి, జిల్లా అధ్యక్షులు ఎస్‌వి మోహన్‌రెడ్డి, జడ్‌పిటిసి, ఎంపిపి, మండల నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించాలి



**ఆదోని, జనవరి 12, ప్రభాతవార్త:** ప్రతి విద్యార్థి విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని బిజెపి జిల్లా అధ్యక్షులు కునిగిరి నీలకంఠ అన్నారు. విదేశాల సమావేశాల ప్రసంగాల్లో ఈ దేశ ధర్మం గురించి గొప్పగా వివరించిన వ్యక్తి స్వామి వివేకానంద అని అన్నారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ ప్రత్యేక ఆహ్వానితులు విట్టా రమేష్‌కుమార్ మాట్లాడుతూ ఈ నెల 12వ తేదీ నుండి 23రకు దేశవ్యాప్తంగా యువజన వారోత్సవాల పేరుతో భారతీయ జనతా యువమోర్చ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా క్రీడాపోటీలు నిర్వహిస్తారని ఇందులో భాగంగానే ఆదోనిలో కూడా యువ మోర్చ ఆధ్వర్యంలో పోటీలను నిర్వహించిన నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. బిజెవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి అంజయ్ కుమార్ మాట్లాడుతూ బిజెవైఎం కమల్ కప్-2025పేరుతో ఆదోని పట్టణంలోని స్థానిక జిహేశ్వర పాఠశాల మైదానంలో క్రికెట్ పోటీలు ఆది, సోమ, మంగళవారాలు నిర్వహిస్తున్నామని ఈ పోటీలు ఎమ్మెల్యే పార్థసారథి, బిజెపి రాష్ట్ర, జిల్లా, మండల నాయకుల సహకారంతో నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఉపేంద్రకుమార్, మధుసూదన్‌శర్మ, కౌన్సిలర్ సురేష్, మహదేవ, నాగార్జున, మణికంఠ, శ్రీకాంత్, శివ, కిరణ్, కాశి, సాయిలు పాల్గొన్నారు.

## గోకులం పాడిపంటల అభివృద్ధికి సహకారం

:- చిప్పగిరి సర్పంచ్ దాసరి గోవిందరాజులు



**చిప్పగిరి, జనవరి 12, ప్రభాతవార్త:** గోకులంతో రైతుల పాడిపంటల అభివృద్ధికి సహకారమని చిప్పగిరి సర్పంచ్ దాసరి గోవిందరాజులు, ఎంపిటిసి ఎల్లంకి రజిని, యువత నాయకులు పోతురాజుల రాముడులు పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రమైన చిప్పగిరిలో ఉపాధి నిధులతో నిర్మించిన రైతు ఎల్లంకి ప్రసాద్ గోకులం షెడ్డుకు ఉపాధి హామీ ఎపిఓ జుబేర్ అహ్మద్, టెక్నికల్ అసిస్టెంట్ మారుతి, పంచాయతీ కార్యదర్శి సురేంద్రనాథ్‌ల ఆధ్వర్యంలో గోకులం పూజ నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ దాసరి గోవిందరాజులు మాట్లాడుతూ ఉపాధి నిధులతో రైతులకు గోకులం షెడ్లు నిర్మాణాలు ఏర్పాటు చేసుకోవాలని ఇది మంచి సదావకాశమనే సూచించారు. అధికారులు కూడా రైతులకు వెంటనే బిల్లులు చేసి అభివృద్ధికి సహకరించాలని కోరారు. మొదట విడతలు 35గోకులం షెడ్లు మంజూరు అయ్యాయని వాటిలో 14పూర్తయినట్లు తెలిపారు. మిగతా రైతులు రెండో విడతలో కూడా దరఖాస్తులు చేసుకుని గోకులాల మంజూరు చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు అమరేష్, అశోక్, కత్రిమాల రామాంజనేయులు, ఫీల్డ్ అసిస్టెంట్ రాము, రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు



**దేవనకొండ, జనవరి 12, ప్రభాతవార్త:** స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఆదివారం దేవనకొండ గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ముందుగా స్వామివివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా విశ్రాంత ప్రధానో పాధ్యాయులు ఉచ్చీరప్ప, బిరామాంజనేయులు, మాజీ సైనికులు వినయ్‌పవార్, శ్రీనివాసులు యాదవ్‌లు మాట్లాడుతూ మన దేశ సంస్కృతి, సంప్రదాయాలు, ఆధ్యాత్మిక విలువలు, వేదాలు, ఉపనిషత్‌లు, పురాణాలు విశ్వవ్యాప్తంగా తెలుసుకోదగినవని, ఆచరిం పదగినవని అన్నారు. 1893 అమెరికాలోని షికాగోలో జరిగిన సర్వమత సమ్మేళన సమావేశంలో భారత దేశ ఔనత్యాన్ని, గొప్పతనాన్ని చాటిచెప్పిన వేదాంత జ్ఞాని మన స్వామి వివేకానందులని ఆయన జీవిత విశేషాలు అందరికి ఆదర్శమన్నారు. స్వామి వివేకానంద రాజయోగం, కర్మయోగం, భక్తి యోగం మొదలగు రచనలు చేసి రామకృష్ణ మిషన్, రామకృష్ణ మఠం స్థాపితం చేసి దేశవ్యాప్తంగా తిరిగి ప్రసంగాలు చేసి యువతలో స్ఫూర్తి నింపాడన్నారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జునరెడ్డి, భీమేష్, గోవిందు, రఘురాం, మనోజ్, ఇనాయుతుల్లా, రంగప్ప ఆచారి, వీరాచారి, ఈశ్వర్, రాముడు, నాగరాజు, బజారి, ఖాదర్, పంచా యతీ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కర్ణాటక మద్యం స్వాధీనం..

:-ఒక బైక్ సీజ్..



**కోసిగి, జనవరి 12, ప్రభాతవార్త:** కోసిగి మండల పరిధిలోని తుంబిగనూరు నుండి జంపాపురం గ్రామం వైపు అక్రమ కర్ణాటక మద్యంతో వెళ్తున్న కోడిముక్కల రాఘవేంద్రఅనే వ్యక్తి నుండి 10 బాక్సులను స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సిఐ భార్గవరెడ్డి తెలిపారు..జిల్లా ఎక్సైజ్ డిప్యూటి కమీషనర్ శ్రీదేవిఆదేశాల మేరకు, ఎక్సైజ్ సూపరింటెండెంట్ సుధీర్‌బాబు నేతృత్వంలో ఈ దాడులను నిర్వహించడం జరిగిందన్నారు.. ఈ దాడుల్లోభాగంగా హోండా షైన్ మోటర్ బైక్‌పై పది బాక్సులు అనగా సుమారు 960 ఒరిజనల్ ఛాయిస్ డీలక్సు విస్కీ టెట్రా ప్యాకెట్లతో కర్ణాటకనుండి కోసిగికి తీసుకుని వస్తుండగా తుంబిగనూరు జంపాపురం మధ్యలో దాడి చేసి పట్టుకున్నట్లు తెలిపారు.. ఈ మేరకు అక్రమ మద్యంనుస్వాధీనం చేసుకుని మోటర్ బైక్‌ను సీజ్ చేసినట్లు నిందితుడు కోసిగి గ్రామం ఎన్‌టిఆర్ నగర్‌కు చెందిన కోడిముక్కల రాఘవేంద్రనురిమాండ్‌కు పంపినట్లు తెలిపారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్ఐకార్తీక్ సాగర్, హెడ్ కె.నాగరాజు, కిశోర్‌కుమార్, కానిస్టేబుళ్లు మునిరంగడు, భరత్, రవికుమార్‌లు పాల్గొన్నట్లు తెలిపారు.. కాగా ఎక్కడైన అక్రమ మద్యం విక్రయిస్తున్నా లేక అక్రమంగా మద్యం తరలిస్తున్నా తెలిసినచో వెంటనే 944092580 అనే నెంబరుకు ఫోన్ చేసి సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగాఉంచి నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ సిఐ భార్గవరెడ్డి సూచించారు..

## గురువుల బెత్తం దెబ్బతోనే మా తలరాతలు మారాయి



**కోవెలకుంట్ల , జనవరి 12, ప్రభాతవార్త:** అమ్మ లాలిపాట, తండ్రి నడక నేర్పు గురువుల బెత్తం దెబ్బ మా తలరాతలను మార్చాలని 1992-93 బ్యాచీకి చెందిన 10వ తరగతి విద్యార్థులు తమ విద్యార్థిదశలోని తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. అదివారము స్థానిక వీరభద్ర ఫంక్షన్ హాలు నందు కోవెలకుంట్ల పట్టణంలోని ప్రభుత్వం ఉన్నత పాఠశాలలో 1992-93 బ్యాచీకి చెందిన పూర్వ విద్యార్థులఆత్మీయ సమ్మేల కార్యక్రమము ప్రముఖ ఉపాధ్యాయ నాయకుడు జివియస్ ప్రసాదరెడ్డి నేతృత్వంలో నిర్వహించుకున్నారు. ఈసందర్భముగా 33 సంవత్సరాల తర్వాత అందరూ కులుసుకుని అలింగనము చేసుకున్నారు. అనంతరం వారికి విద్యను బోదించిన గురువులు ఓబులేసు, వీరబ్రహ్మాం జివిసుబ్బారెడ్డి నాగేంద్రప్ప, అటెండరు సత్యం, సామెల్‌లను వారు శాలువలు కపింప ఘనంగా సన్మానించారు. చిన్నతనములో తాము మారముమ చేస్తున్న సమయంలో అమ్మ లాలీ పాట, అలాగే నడిచి నడువ లేని సమయంలో నాన్న వ్రేలు పట్టుకుని నడతను నేర్పిన విదానాలు వారు నెమరు వేసుకుంటు ముఖ్యంగా ఇక్కడున గురువుల బెత్తం దెబ్బను రుచి చూడటముతో తాము నేడు ఇలా ఎవరిక తోచిన దేవుడు ఇచ్చిన స్థానాల్లో కొగుతున్నామని వారు నాడు అ దెబ్బ కొట్టక పోయి ఉంటే మా జీవితాలు చిన్న బిన్నము అయ్యేవని వారు గురువులకు పాదాబివందనము చేస్తు నెమరు వేసుకున్నారు. అనంతరము ఒకరినొకరు తమ జీవితములో జరిగిన తీపి, చేదు సంఘటనలు నెమరు వేసున్నారు. ఇలాంటి సమ్మెళన కార్యక్రమాలు ప్రతి ఏడాది జరుపుకోవాలని తీర్మాణము చేసుకున్నారు.

## గోరంట్ల రెసిడెన్సియల్ పాఠశాలకు కాంపౌండు వాల్ ఏర్పాటుకై ఎమ్మెల్యేకు వినతి



**కోడుమూరు, జనవరి 12, ప్రభాతవార్త:** కోడుమూరు మండలం గోరంట్ల రెసిడెన్సియల్ (మహాత్మజ్యోతిరావు పూలే) పాఠశాలకు కాంపౌండు వాల్‌ను నిర్మించాలని కోరుతూ ఆదివారం కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరికి గోరంట్ల సర్పంచ్ బాలక్రిష్ణ, పాఠశాల విద్యాకమిటి ఛైర్మన్ బాలమద్దిలేటి, టీడీపీ నాయకులు బలరామ్, మద్దయ్య, కున్నూరు మధులు వినతి పత్రంను అందజేశారు. పాఠశాలకు కాంపౌండు వాల్ లేక పోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతు న్నారన్నారు. అంతే గాక పాఠశాలల్లోకి అనేక సార్లు విష సర్పాలు సంచరిస్తున్నాయని వీటి వల్ల విద్యార్థులు తీవ్ర భయాందోళనల మధ్య చదువులు సాగిస్తున్నారని వారు ఎమ్మెల్యేకు విన్నవించారు. ఈ విషయంపై గతంలో అనేక సార్లు ప్రభుత్వ దృష్టికి తీసుకుపోయిన సందర్భాలున్నాయని గుర్తు చేశారు. ఇదే పాఠశాల నుంచి ఎందరో అనేక పదవులు అలంకరించిన చరిత్రలు ఉన్నాయని, అందటి విశిష్టత కల్గిన గోరంట్ల పాఠశాలలో నెలకొన్న సమస్యలపై స్పందించి వాటి పరిష్కారం కోసం అవసరమైన నిధులను మంజూరు చేయించాలని వారు కోరారు. ఈ విషయంపై స్పందించిన కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి గోరంట్ల రెసిడెన్సియల్ పాఠశాలకు కాంపౌండు ఏర్పాటు చేసే విషయంపై తాను వెంటనే ప్రభుత్వ దృష్టికి తీసుకుపోతానని హామిచ్చారు.

## ప్రతిఒక్కరూ స్వామి వివేకానందుడిని ఆదర్శంగా తీసుకోవాలి

- ఘనంగా స్వామివివేకానంద 163 జయంతి వేడుకలు



**గడివేముల, జనవరి12, ప్రభాతవార్త;** ప్రతిఒక్కరూ స్వామి వివేకానందుడిని ఆదర్శంగా తీసుకోవాలని శ్రీ రాజరాజేశ్వరి ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ ఎం.రామేశ్వరావు పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం స్వామివేకానంద 163వ జయంతి వేడుకలను కరస్పాండెంట్ ఎం.రామేశ్వరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ ఎం.రామేశ్వరరావు మాట్లాడుతూ స్వామి వివేకానంద మనదేశం యొక్క గొప్పతనాన్ని గురించి ప్రపంచానికి చాటి చెప్పారన్నారు. ముఖ్యంగా యువతకు స్ఫూర్తిదాయకంగా అనేక రకాలుగా మార్గదర్శకంగా నిలిచారు. దేశ భవిష్యత్ యువత చేతుల్లో ఉందని, యువత మంచి మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. యువకులందరూ వివేకానందుడిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. జనవరి 12న జాతీయ యువజన దినోత్సవంగా దేశవ్యాప్తంగా నిర్వహించుకుంటామన్నారు. వివేకానందుడి చెప్పిన మార్గంలో మనమందరం నడవాలని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏఓ ఎం.బి.ఎన్.రాఘవేంద్రరావు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతుల అభివృద్ధి కోసమే మినీ గోకులాలు



**రుద్రవరం, జనవరి 12, ప్రభాతవార్త:** రైతుల అభివృద్ధి కోసమే రాష్ట్ర ప్రభుత్వం మినీ గోకులాలను మంజూరు చేసిందని మండల టిడిపి కన్వీనర్ ఎల్‌వి రంగనాయకులు, మాజీ సర్పంచ్ టిడిపి సీనియర్ నాయకులు కోలా గురుమూర్తి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ఫారెస్టు కార్యాలయ సమీపంలో రూ.2.30 లక్షల మహాత్మగాంధీ జాతీయ ఉపాధి హామి పథకం నిధులతో మినీ గోకులంను ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పాడిరైతులు పాల ఉత్పత్తి ద్వారా మరింత పురోగతికి రావాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించి మినీ గోకులానుమంజూరు చేసిందన్నారు. వీటి ద్వారా రైతులు మరింత అభివృద్ధిలోకి రావాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో పశువైద్యశాల ఏడి గిడ్డయ్య, ఉపాధి హామిపథకం ఈసి సుబ్బన్న, టిడిపి నాయకులు చంద్రశేఖర్‌యాదవ్, కొమ్మలపాటి రాజారావు, జి శ్రీను పలువురు నాయకులు రైతులు పాల్గొనా న్నరు.

# భక్తులకు మోక్షం... శ్రీ అంబా భవాని కటాక్షం..!

**- నేడు వెండికొండపై ఘనంగా అంబా భవాని రథోత్సవం**

**కోసిగి, జనవరి 12, ప్రభాతవార్త**

శరణం వేడిన భక్తులకు అభయం నొసిగి ఆపదలో ఉన్న వారిని ఆదుకునే అమ్మగా, మోక్ష ప్రధాయినిగా పేరొందిన శ్రీ అంబా భవాని రథోత్సవం ఈ నెల 13వ తేదిన కోసిగి మండలం అర్లబండ గ్రామంలోని రజిత కొండలో ఘనంగా జరుగనుంది. భక్తులకు ఇలవేల్పుగా, నమ్మిన వారికి ఆరాధ్యదైవంగా వెలుగొం దుతూ వెండి కొండ(గిరి)పై కొలువైన అమ్మ భవాని ఉత్సవాలు గ్రామస్తులే కాక, కర్ణాటక, తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల తుంగభద్ర నదీతీర ప్రాంతవాసులు, మహరాష్ట్ర రాష్ట్రాల ప్రజలు పాల్గొని అత్యంత భక్తి శ్రద్దలతో వేడుకలు జరుపుకొంటూ తమ మొక్కుబడులు చెల్లించుకుంటారు. అమ్మవారికి అత్యంత ప్రియ భక్తుడైన మర్రిస్వామి తాత నేతృత్వంలో ఈ ఉత్సవాలను ప్రజలు జరుపుకుంటారు. ఇక దేవి అంబాభవాని ఉత్సవాలు గురించి గ్రామ పెద్దలు తెలిపిన వివరాలు పరిశీలిస్తే ..

పూర్వం కోసిగి మండల పరిదిలో గల వందగల్లు గ్రామ కొండల్లో తపస్సు చేసుకుంటున్న కృష్ణావదూత అనే భక్తుడికి మెచ్చి అంబా భవాని కలలో కనిపించి అల్లంతా దూరంలో కనిపించే వెండికొండపై తనను ప్రతిష్టించి పూజలు చేయాలని చెప్పింది. దీంతో కృష్ణావదూత దేవి సూచించిన కొండకు చేరుకొని అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్టించాడు. ఆనాటి నుండి దానిని అల్లాబండ అని, అల్లేబండ అని పిలుస్తూ కాలక్రమేణ అర్లబండగా మారినట్లు పెద్దలు తెలుపుతున్నారు. కొండపై అమ్మవారి కోసం దిగువ ప్రాంతంలో భక్తులు నివాసాలు ఏర్పరచుకోవడంతో అక్కడ గ్రామం ఏర్పడిందని, ఈ గ్రామాన్ని అంబా భవాని నిత్యం కాపాడుతూ భక్తులను రక్షిస్తుందని అక్కడి వారి ప్రగాడ విశ్వాసం. ప్రతి సంవత్సరం పుష్య మాసం పౌర్ణమి పునర్వాస రోజున ఈ అమ్మవారికి రథోత్సవ వేడుకలు నిర్వహిస్తారు. గ్రామం దిగువ భాగం నుండి కొండపైకి ప్రభుత్వం రోడ్డు సౌకర్యం కల్పించడంతో పిల్లలు, వృద్దులు వాహనాల్లో అమ్మవారి సన్నిదానంలోకి వెళ్లే అవకాశం కలిగింది. గతంలో ఈ గుడి చేరుకోవాలంటే దాదాపు 500మెట్లు ఎక్కి ఆయాస పడేవారు. అయితే ప్రస్తుతం రెండు వైపుల రోడ్డు వేయడంతో భక్తులు



సునాయసంగా కొండపైకి వెళ్లి అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్నారు. మూడు రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాలలో భక్తులు అత్యధికంగా పాల్గొని అమ్మ కృపకు పాత్రులు కావాలని ఆలయ పెద్దలు కోరారు. ఈ రథోత్సవం ప్రారంభంతోనే కొత్త ఏడాదిలో అన్ని చోట్ల రథోత్సవాలు ప్రారంభమవుతాయని పెద్దలు తెలుపుతున్నారు.. ఇందులో భాగంగా అర్లబండ రథోత్సవం జరిగిన రెండవ రోజునే ఎమ్మిగనూరులోని నీలకంఠేశ్వర రథోత్సవం జరగడం విశేషం.. ఈ సందర్బంగా మంత్రాలయం ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి, మాన్వి, రాయచూరు ఎంఎల్ఏలు వివిధ రాజకీయ నాయకులు పూజలలో పాల్గొంటున్నట్లు నిర్వాహ కులు తెలిపారు. ఇంతటి మహత్తు కలిగిన అంబా భవాని వెలసిన గ్రామం పేరు మీదనే అర్లబండ ప్రాథమిక వ్యవసాయ పరస్పర సహకార సంఘంను స్థాపించారు. రథోత్సవం సందర్బంగా ఎలాంటి ఆవాంచనీయ సంఘటనలు జరగకుండా ముందుజాగ్రత్త చర్యగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు కోసిగి సిఐ మంజునాథ్, ఎస్ఐ చంద్రమోహన్‌లు తెలిపారు. కాగా ఈ ఉత్సవాలకు ఆర్‌టిసి ఆదోని డిపోనుండి ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు ఆర్‌టిసి అధికారులు తెలిపారు.



# నా పై కబ్జా ఆరోపణలు చేశారు.. మీ దగ్గర ఆధారాలు ఉంటే నిరూపించండి.

**: పాణ్యం మాజి ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి .**



**నంద్యాల, జనవరి 12,ప్రభాతవార్తప్రతినిధి**

"నిన్న పవన్ కళ్యాణ్ పిన్నాపురం పవర్ ప్రాజెక్ట్ సందర్శించారు"వైఎస్ జగన్ హయంలో ఇండస్ట్రీస్ వెళ్లిపోయాయి అని ప్రచారం చేశారు. రెండు సంవత్సరాల కాలంలో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తి చేసుకుంటుంది. ముఖ్యంగా భూములు ఇచ్చిన పిన్నాపురం, తండా ప్రజలకు కృజ్ఞతలు చెప్పాలి.. రైతులు భూములు ఇచ్చి, వారికి పరిహారం ఇచ్చాకే ఈ ప్రాజెక్ట్ నిర్మాణం జరిగింది. దేశంలోనే అతిపెద్ద ప్రాజెక్ట్ ఈ పవర్ ప్రోజెక్ట్. .టీడీపీ ప్రభుత్వ హయంలో సోలార్ పార్క్ కు అనుమతులు ఇచ్చారు.. వైఎస్ జగన్ హయంలో మిగితా ప్రాజెక్ట్ కు అనుమతులు, అటవికి సంభందించిన అనుమతులు ఇచ్చారు. వైసిపి ప్రభుత్వంలోని మంచి జరిగిందని పవన్ కళ్యాణ్ ఒప్పుకునందుకు ఆయనకు ధన్యావాదాలు. వైఎస్ జగన్ పరిశ్రమలకు ఎప్పుడు వ్యతిరేకం కాదు. రైతులను ఒప్పించి వారికి నష్టం జరగకుండా వైఎస్ జగన్ ప్రాజెక్ట్ నిర్మాణానికి కృషి చేశారు. పవన్ కళ్యాణ్ ను కోరుతున్నది ఒక్కటే 212సర్వేలో రైతులకు పరిహారం ఇస్తామని కంపెనీ హామీ ఇచ్చారు. ప్రాజెక్ట్ కు భూములు ఇచ్చిన రైతులకు పరిహారం ఇప్పించాలని కోరుతున్నా. ఎన్నికల ముందు నా పై కబ్జా ఆరోపణలు చేశారు, మీ దగ్గర ఆధారాలు ఉంటే నిరూపించండి. నేను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో రైతులతో మాట్లాడి ప్రాజెక్ట్ కు ఇబ్బందులు లేకుండా చేశాను. జగన్ ఉన్నపుడే గ్రీన్ కో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణం జరిగింది. మీ చేతగానితనం మాపై అక్కసు వెళ్లగక్కాతు న్నారు. సోలార్ పార్క్ ఎన్నిరోజుల్లో నిర్మాణం జరిగింది, గ్రీన్ కో పవర్ ప్రోజెక్ట్ ఎన్ని రోజుల్లో నిర్మాణం జరిగిందో. అందరూ చూస్తున్నారు అని నంద్యాల జిల్లా అధ్యక్షులు మరియు పాణ్యం మాజీ ఎమ్మెల్యే శ్రీ కాటసాని రాంభూపాల్ రెడ్డి గారు అన్నారు.. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి కర్నూలు అనుబంధ విభాగాల జిల్లా అధ్యక్షులు మరియు వైఎస్ఆర్సిపి కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు..

## గోకులం షెడ్డును ప్రారంభించిన ఎంఎల్ఏ



**సొళహాళ్ళి(మంత్రాలయం), జనవరి 12, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని సొళహాళ్ళి గ్రామంలో ప్రభుత్వం తరుపున నూతనంగా నిర్మంచిన గోకులం షెడ్డును ఎంఎల్ఏ వై. బాలనాగిరెడ్డి ఆదివారం ప్రారంభించారు. గ్రామానికి చెందిన రైతు బోయ ఈరన్నకు 90శాతం రాయితీతో నూతన గోకులం షెడ్డును నిర్మించారు. ముందుగా ఎంఎల్ఏకు గ్రామానికి చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘన ంగా స్వాగతం పలికారు. అనంతరం రిబ్బన్ కత్తిరించి ఈ షెడ్డును ప్రారంభం చేశారు. ఈ సందర్బంగా గ్రామ ప్రజలు పలు సమస్యలను ఎంఎల్ఏ దృష్టికి తెలియజేశారు. త్వరలోనేప్రజల సమస్యలను పరిష్కరిస్తామని ఎంఎల్ఏ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు భీంరెడ్డి, విశ్వనాథ్‌రెడ్డి, నాయకులు సత్యరారాయణరెడ్డి, సాయినాద రెడ్డి, నరి స్ రెడ్డి, మల్లికార్జునరెడ్డి, అనిల్‌కుమార్‌రెడ్డి, జయరాంరెడ్డి, విజయరాంరెడ్డి, డీలర్ బొజ్జప్ప, ఏపిడి లోకేశ్వర్, ఎంపిడిఓ శోభారాణి, ఏపిఓ తిమ్మారెడ్డి, ఈఓఆర్‌డి ప్రభావతి, వెటర్నరీ డాక్టర్ సురేఖ, ఈసి శ్రీనివాసులు, టిఏలు నాయుడు, మరుధ్వతి, రేణుక తదితరులు పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే సహించేది లేదు

**- మంత్రాలయ ం సిఐ పుల్లెం రామాంజులు**

**మంత్రాలయం, జనవరి 12, ప్రభాతవార్త:**



సంక్రాంతి పర్వదినం సందర్భంగా మండలంలోని గ్రామాల్లో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే సహించేది లేదని మంత్రాలయం సిఐ పుల్లెం రామాంజులు అన్నారు. ఆదివారం ఆయన మంత్రాలయం పోలీస్ స్టేషన్‌లో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్వదినం పేరుతో కోడిపందేలు, పేకాట తదితర కార్యకలాపాలు నిర్వహిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. గతంలో పండుగ సమయంలో కోడిపందేలు, జూదాలు నిర్వహించిన వారిపై ప్రత్యేక నిఘా ఉంచామన్నారు. గ్రామాల్లో అక్రమ మద్యం, బెల్టుషాపులు, నాటుసారా విక్రయించడం చేయకూడదన్నారు. అలాంటి వారిపై పిడియాక్టు కేసు నమోదు చేస్తామన్నారు. ప్రజల ప్రశాంతతకు భంగం కలిగించవద్దన్నారు. పండుగ సమయంలో ప్రజలు ఇతర గ్రామాలకు వెళ్ళే సమయంలో తమ విలువైన వస్తువులు, నగలు, నగదును సురక్షితంగా ఉంచుకోవాలన్నారు. అటువంటి వారు పోలిసులకు తప్పకుండా సమాచారం ఇవ్వాలన్నారు. కావున మండలంలోని ప్రజలు సంక్రాంతిపండుగను ప్రశాంతంగా జరుపుకోవాలన్నారు.

## ఆరునెలల కాలంలోనే.. మెరుగైన అభివృద్ధి

**- టిడిపి ఇంఛార్జ్ రాఘవేంద్రరెడ్డి**

**చెట్నహళ్ళి(మంత్రాలయం), జనవరి 12, ప్రభాతవార్త:**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కేవలం ఆరునెలల స్వల్ప కాలవ్యవధిలోనే రాష్ట్రంలో మెరుగైన అభివృద్ది సాధిస్తున్నామని నియోజకవర్గ టిడిపి ఇంఛార్జ్ రాఘవేంద్రరెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని చెట్నహళ్ళి గ్రామంలో నూతనంగా నిర్మించిన గోకులం షెడ్డును ప్రారంభించారు. ముందుగా రిబ్బన్ కత్తిరించి, ప్రత్యేక పూజలు నిర్వహించి ఈ షెడ్డును ప్రారంభం చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని పాడిపరిశ్రమ అభివృద్ది చెందాలనే సదుద్దేశంతో రైతు కేవలం 10శాతం నిధులు చెల్లించి90శాతం రాయితీ నిధులతో ఈ షెడ్ల నిర్మాణాలను ప్రభుత్వం చేపట్టిందన్నారు. కావున అర్హులైన రైతులు ఉంటే అధికారులను సంప్రదించి ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్‌పిటిసి లక్ష్మయ్య, చావడి వెంకటేష్, చెట్నహళ్ళి నాయకులు నాగేష్, వరదరాజులు, అశోక్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, మల్లేష్ ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.



# నిజాలను నిర్భయంగా వ్రాసేది.. వార్త తెలుగు దినపత్రిక

**: నూతన సంవత్సరం కాల్యెండర్‌ను ఆవిష్కరించిన డిఎస్పీ రామాంజి నాయక్**



**ఆత్మకూరు, జనవరి12, ప్రభాతవార్త:**

ప్రజలకు, ప్రజాప్రతినిధులకు ప్రభుత్వ అధికారులకు వారదిగా ఉంటూ ప్రజా సమస్యలపై నిత్యం కలంతో వెలుగులోకి తెస్తూ తెల్లవారకముందే ప్రజల ముంగిట సమస్యలను ఉంచి నిజాలను నిర్భయంగా వ్రాసే తెలుగు జాతీయ వార్త దినపత్రిక అని ఆత్మకూరు డిఎస్పీ రామాంజి నాయక్ తెలిపారు. ఆదివారం పట్టణంలోని డిఎస్పీ కార్యాలయంలో 2025 నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఆత్మకూరు వార్త సీనియర్ రిపోర్టర్ రవికుమార్ ఆధ్వర్ యంలో క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్బంగా డిఎస్పీ మాట్లాడుతూ తెలుగు జాతీయ వార్త దినపత్రిక ఈడి మేనేజింగ్ డైరెక్టర్ గౌరవ సంఘీ, నంద్యాల, కర్నూలు ఉమ్మడి జిల్లాల మేనేజర్ మదుసుదన్, జిల్లా పాత్రికేలుకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎన్నో సంచలనమైన కథనాలు వ్రాస్తూ ప్రజల ముంగిట ఉంచి అధికారులకు ప్రజాప్రతినిధులకు, ప్రజలకు వారదులుగా పనిచేస్తూ నేటికి వార్త దినపత్రిక చరగని ముద్రగా నిలచిందని గుర్తు చేశారు. పత్రిక రంగంలో జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకొని నేడు దినదిన అభివృద్దితో పాటు పత్రిక రంగంలోనే చరిత్ర స్థాయిలో నిలచిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిద పత్రికల సీనియర్ పాత్రికేయులు మురహరి మల్లయ్య, శ్యామ్, రాము, సల్మాన్‌ఖాన్, అన్వర్, పేరుమాల చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## అడుగట్టిన శ్రీశైలం రిజర్వాయరు అందోళనలో రబీ రైతులు

**: విద్యుత్ ఉత్పాదన కోసం రైతుల నోట్లో మట్టి**



**నంద్యాల, జనవరి 12, ప్రభాతవార్తప్రతినిధి**

రాయల సీమకు గుండె కాయ లాంటి శ్రీశైలం జలాశయములో నానాటికి నీరు అందుగంటి పోతుండటముతో రబీ రైతులు అందోళన చెందున్నారు, రాయలసీమకు తలమానికంగా ఉన్న శ్రీశైలం రిజర్వాయరలో నీరు పాతలము వరము చేరుతున్నాయని కేవలము విద్యుత్ ఉత్పాదన కోసం రైతుల నోట్లో మట్టి కొట్టుతున్నారని రైతులు అందోళన చెందుతున్నారు. ఈ ఏడాది మార్చి అఖరు వరకు వారం విడిచి వారం నీటికి విడుదల చేస్తామని రైతులకు ప్రభుత్వ అధికారులతో పాటు సాక్షత్తు జిల్లా కలెక్టరు కూడా చెప్పడము జరిగింది. దీనితో రైతులు కెసి, యస్‌అర్‌బిసి, తెలుగగంగ ,కుందూ లాంటిని ,నమ్ముకుని రబీలో అరుతడి పంటలు సాగు చేశారు కొందరు దౌర్యము చేసి వరి లాంటి పంటలు కూడా సాగు చేశారు. అయితే ఈ సంవత్సరము జూన్ 1నుండి 10-1-205 వరకు శ్రీశైలం రిజర్వాయరుకు 1550 జియంసిల కృష్ణా జలాలు వచ్చి చేరాయి. అయితే ఇదే అదునుగాచూసుకుని రెండు రాష్ట్రాలు, తెలంగానా, అంధ్రప్రదేశ్ రెండునూపోటీ పడి విద్యుత్ ఉత్పత్తి చేపస్తున్నాయి ఉమ్మడి రాష్ట్రాల ఒప్పందము ప్రకారము నాగార్జునసాగర్ విద్యుత్ ఉత్పాదన కొరకు 264 టియంసిల మాత్రమే విడుదల చేయవలిసి ఉంది. కాని నేటి వరకు నాగార్జున సాగర్‌కు 1168 టియంసిలు నీటిని విడుదల చేశారు. అయితే శ్రీశైలంరిజర్వాయరుకు ఇంత నీరు వచ్చినప్పుడు రిజర్వాయరు కనీస నీటి మట్టం 854 అడుగులలో ఉండే 90టియంసల నీటి వచ్చే సంవత్సరము అరంభము వరకుఅంటే (జూన్1 2025) వరకు నిలువ ఉండాలి. అంటే శ్రీశైలం రిజర్వాయరులో 872 అడుగులలో 150టియంసిల నీరు నిలువ ఉంచాలి. ప్రస్తుత డ్యాంలో నీటి నిల్వలు 103.14 టియంసీలకు పడి పోయాయి. సీమలో రైతులు సాగు చేసిన రబీ పంటలు రైతుల చేతికి రావాలంటే మార్చి నుండి ఏప్రిల్ వరకు సమయం పట్టుతుంది. అందు కోసం వారాయి పద్దతిలో నీరు ఇవ్వాలన్నా మార్చి అఖరు వరకు నీరు ఎలా ఇస్తారని రైతులు అంటున్నారు. రైతులకు నేటికి రబీ పంటలు పూర్తిగా సాగు చేయ్యలేదు. కొన్ని ప్రాంతాలో సాగు చేస్తుండగా మరికొన్ని ప్రాంతాల్లో నేటికి మొదటి దశలో ఉన్నాయి, కావునరైతుఅ అవసరాలతో పాటు వచ్చే జూన్ వరకు నీటి నిలువ శాతము తగ్గకుండా చూడాల్సిన బాద్యత అదికారులపై అటు ప్రజాప్రతినిదుల మీద ఉందని రైతుల బాదాలు కష్టాలు దృష్టిలో ఉంచుకుని రిజర్వాయరులో నీటిని అడుగంటి పోకుండా చూడలని రైతులు కోరుతున్నారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

**బనగానపల్లె, జనవరి12, ప్రభాతవార్త:**



సంక్రాంతి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని బనగానపల్లె ఆర్యవైశ్య సంఘం, యువజన సంఘం, ఆర్యవైశ్య మహిళా మండలి ఆధ్వర్యంలో కొండపేట అమ్మవారిశాలలో ఆదివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గాధంశెట్టి వేణుగోపాల్, ప్రధాన సెక్రటరీ శ్రీరామ వెంకటసు బ్రహ్మణ్యం, మారుతి గుండా రవిల పర్యవేక్షణలో మహిళా సంఘం సభ్యులు నూకల వాసవి, ఇల్లూరి వాణి, నల్లగట్ల ఉమామహేశ్వరిల ఆధ్వర్యంలో జరిగిన ఈ ముగ్గుల పోటీల్లో పెద్దఎత్తున మహిళలు పాల్గొన్నారు. ముగ్గుల పోటీల న్యాయనిర్ణేతలుగా డాక్టర్ వాణి, శ్రీధర అరుణలు వ్యవహరించారు. పోటీల్లో విజేతలుగా గెలుపొందిన సుభాషిణి, వంకధార సౌమ్య, ఎం. నీరజాలకు వరుసగా మొదటి బహుమతి కామాక్షిదేవి వెండి దీపాలు, ద్వితీయ బహుమతి రెండు వెండి చిన్న ప్రసాదం ప్లేట్లు, తృతీయ బహుమతిగా వెండి కుంకుమ భరణి దాతల సహకారంతో అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ఆర్యవైశ్య సంఘం మహిళలు, ఆర్ య్యవైశ్య సంఘం పెద్దలు, సభ్యులు పాల్గొన్నారు.

## 75 ఏళ్ల తరువాత ఒకే వేదికపై పూర్వపు విద్యార్థులు

**: పాత జ్ఞాపకాలను నెమరేసుకున్న మిత్రులు**

**: వైభవంగా ప్లాటినం జూబ్లీ వేడుకలు**

**: గురువులకు సన్మానం**

**ఎమ్మిగనూరు, జనవరి 12 ప్రభాతవార్త :**

ఆ ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల కు 75 ఏళ్ల చరిత్ర ఉంది. ఇక్కడ చదువుకున్న విద్యార్థులు వివిధ రంగాలలో ఉద్యోగాలు, వ్యాపారాలు, రాజకీయాలు, మీడియా ప్రతినిధులుగా, వ్యవసాయ దారులుగా ,సంఘసేవకులు గా ఉన్నారు. వీరందరూ 75 ఏళ్ళు తరువాత ఒకే వేదికపై కలుసుకున్నారు. ఆదివారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ప్లాటినం జూబ్లీ కమిటీ ఆధ్వర్యంలో పూర్వపు విద్యార్థులు విద్యార్థుల సమ్మేళనం వైభవంగా జరిగింది. దాదాపు 2 వేల నుండి 3 వేల మంది పూర్వపు విద్యార్థులు పాల్గొన్నారు. 1948 నుండి 2024 వరకు విద్య నేర్పిన గురువులకు సన్మానం చేశారు. పలు సాంస్క ృతిక కార్యక్రమాలు చేపట్టారు. గురువులు, విద్యార్థుల మధ్య జరిగిన పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. 75 ఏళ్ల తరువాత ఒకే వేదికపై కలుసుకోవడం సంతోషంగా ఉందని పలువురు విద్యార్థులు అభిప్రాయాన్ని తెలియజేశారు. అందరూ కలిసి సంతోషంగా బోజనాలు చేశారు. కార్యక్రమంలో లోకాయుక్త మాజీ జస్టిస్ నరసింహ రెడ్డి, పూర్వపు విద్యార్థులు పి తిక్కారెడ్డి, ఎంఆర్ గంగాధర్ , తహసీల్దార్ ఆంజనేయులు, మల్లెల అల్ ఫ్రైడ్ రాజు, ఎంసి శివకుమార్, బాలన్న , మాచాని వెంకటేష్, బైలుప్పల షఫీఉల్లా, తట్టే బుడ్డప్ప, విలేకరి శ్రీనివాస నాయుడు, జీబీ పరమేష్, డాక్టర్ గణేష్, డాక్టర్ రాఘవేంద్ర, సునీల్ కుమార్, ఉప్పర గోపి పాల్గొన్నారు.



## సంక్రాంతి పండుగను సుఖసంతోషాలతో జరుపుకోవాలి..

**- టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గుడిసె ఆది కృష్ణమ్మ**



**ఆదోని, జనవరి 12, ప్రభాతవార్త**

ప్రజలందరు సంక్రాంతి పండుగను ఇంటిల్లిపాది సుఖసంతోషాలతో జరుపుకోవాలని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గుడిసె ఆది కృష్ణమ్మ ఆకాంక్షించారు. ఆదివారం మండిగిరి గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో టిడిపి, బిజెపి, జనసేన నాయకుల ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గుడిసె ఆది కృష్ణమ్మ, మాన్ల నాగరాజు, మాజీ మార్కెట్‌యార్డు డైరెక్టర్ గాజుల చంద్రశేఖర్‌తో పాటు 40మంది ఈ పోటీల్లో పాల్గొన్నారు. ఈ పోటీల్లో మొదటి బహుమతిని మిక్సీ చిట్టెమ్మ, రెండో బహుమతిని కుక్కర్ శశికళ, మూడు బహుమతిని గిన్నెలసెట్ అంజలిలు గెలుచుకున్నారు. అలాగే పోటీల్లో పాల్గొన్న ప్రతిఒక్కరికి బహుమతిని ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు, మాజీ ఎంపిపి మురళీ, గోపాల్, మండగిరి బాబురావు, రవి, ఆటో రెడ్డి, నాగేంద్ర, మండిగిరి నాయుడు, కురుబ వెంకోబ, లక్ష్మన్న, కపటి మహదేవ, విజయ్, దేవేంద్ర, రామకృష్ణ, సోమిరెడ్డి, గొల్ల తిక్కన్న, రామాంజి, బిజెపి నాయకులు మహేష్, నాగేష్, జనసేన నాయకులు ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల అభివృద్దే టిడిపి ధ్యేయం..!

**- ఆలూరు టిడిపి ఇంచార్జ్ వీరభద్రగౌడ్**

**దేవనకొండ, జనవరి 12, ప్రభాతవార్త**

రైతులను అభివృద్ధి పరచడమే టిడిపి ప్రభుత్వ ధ్యేయమని ఆలూరు టిడిపి ఇంచార్ జ్ వీరభద్రగౌడ్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని కొత్తపేట గ్రామంలో గొల్ల వీరేష్, రాముడు అనే రైతులు నిర్మించుకున్న మినీ గోకులం షెడ్డును ఆలూరు టిడిపి ఇంచార్ జ్ వీరభద్రగౌడ్ ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మినీ గోకులం షెడ్లను పశువులు ఉన్న ప్రతిఒక్క రైతు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రెండు పశువులకు రూ. 1లక్ష15వేలు, నాలుగు పశువులకు రూ. 1లక్షల85వేలు, ఆరు పశువులకు రూ. 2లక్షల30 వేలతో ప్రభుత్వం గోకుళం షెడ్లు నిర్మిస్తుందని తెలిపారు. పాడి రైతులను ఆర్థికంగా అభివృద్ది చేయడానికి గోకులం షెడ్డు నిర్మాణం చేపట్టిందన్నారు. గోకులం షెడ్ల ద్వారా పాడి పశువులకు ఆరోగ్యం, పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ గౌరీదేవి, ఏపిడి పక్కీరప్ప, ఏపిఓ కృష్ణమూర్తి, టిడిపి నాయకులు కప్పట్రాళ్ల మల్లికార్జున, బడిగింజల రంగన్న, ఈదుల దేవరబండ సుభాన్, మాజీ ఎంపిటిసి ఆకుల వీరేష్, మలకన్న, వెలమకూరు, బేతపల్లి, గుడిమిరాళ్ల సర్పంచ్‌లు భాస్కర్, మహేశ్వరరెడ్డి, శేషిరెడ్డి, ఎంపిటిసి తిమ్మప్ప, ఆలూరు తెలుగు యువత అధ్యక్షులు రాజాసాబ్, వెంకటస్వామి గౌడ్, మల్లికార్జునగౌడ్, తెర్నేకల్లు గ్రామానికి చెందిన నాగేష్, చిన్న రాముడు, తిమ్మప్ప, జనసేన మండల అధ్యక్షులు వీరేష్ పాల్గొన్నారు.



# కిడ్నాప్ అయినా.. బాలుడు క్షేమముగా లభ్యం

**: తల్లిదండ్రుల ఇంటి వద్దే బాలుడిని వదిలి వెళ్ళిన దుండగలు..?**

**కర్నూలు, జనవరి 12, ప్రభాతవార్త :**

గత నెల 20 వ తేదీన కర్నూలు నాలుగవ స్టేషన్ పరిధిలో కిడ్నాప్ కు గురైన బాలుడి కథ ఎట్టకేలకు సుఖాంతం అయింది. డిల్లీ ప్రాంతం నుండి వచ్చి కర్నూల్ కోడుమూర్ శివార్లలో గుడిసెలు వేసుకొని రోడ్డు పై పిల్లల బొమ్మలు అమ్ముకొని జీవించే ఆజిత్ రాథోడ్, అతని భార్య ఆశా, తన పిల్లలతో కలసి జీవిస్తున్నారు. గత నెల 20 వ తేదీన అర్ధ రాత్రి గుడిసెలో నిద్రిస్తుండగా వారి 8 నెలల చిన్న కొడుకు ఆకాష్ రాథోడ్ ను ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు కిడ్నాప్ చేసినట్లుగా కర్నూలు నాలుగవ పట్టణ పోలీస్ స్టేషన్లో పోలీసులకు ఫిర్యాదు చేశారు. కర్నూలు జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఆదేశాల మేరకు కర్నూలు డిఎస్పీ జె. బాబు ప్రసాద్ ఆధ్వర్యంలో కర్నూలు నగరం లోని పోలీసు అధికారులందరూ బృందాలుగా ఏర్పడి విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టారు. ఆవకాశం ఉన్న అన్నీ ప్రాంతాల లోని సీసీ కెమెరాలను పరిశీలించారు. అనుమానిత మొబైల్



నెంబర్ లను సేకరించి విచారిస్తూ, అనుమానిత వ్యక్తులను తనీఖీ లు చేస్తూ, కర్నూలు జిల్లాతో పాటు కర్నాటక, తెలంగాణ రాష్ట్రాలలో కూడా గాలింపు చర్యలు చేపట్టారు. అయినా ఎలాంటి ఫలితం లేదు. కిడ్నాప్ అయిన బాలుడు గత రాత్రి సుమారు 11 గంటల ప్రాంతములో ఆకస్మికముగా తల్లి దండ్రుల ఇంటి కి దగ్గరలో క్షేమముగా కనిపించాడు. ఈ విషయాన్ని పిల్లవాడి తల్లిదండ్రులు పోలీసులకు తెలియజేశారు. సదరు బాలుడిని కిడ్నాప్ సమయంలో కనిపెట్టేందుకు పోలీసులు తీవ్ర ప్రయత్నాలు చేసినప్పటికీ ఫలితం రాలేదు. అయితే తమ ప్రయత్నాల వల్ల నే కిడ్నాపర్లు భయపడి బాలుడిని తల్లిదండ్రుల వద్ద వదిలి వెళ్లారని పోలీసులు చెబుతున్నారు. ఈ విషయంలో భిన్న కథనాలు వినిపిస్తున్నాయి. బాలుడు కిడ్నాపర్ల నుంచి తీసుకువచ్చామని చెబితే... కిడ్నాపర్లను చూపించాల్సి ఉంటుంది. వారిని అరెస్టు చేసి రిమాండ్కు పంపాల్సి వస్తుంది . బాలుడిని సమీప బంధువులే తీసుకువెళ్లడంతో కిడ్నాప్ కథను మూసి పెట్టారని... ఎనిమిది నెలల బాలుడు క్షేమంగా దొరికాడని తల్లిదండ్రులు కథ చెబుతున్నట్లు అనుమానాలు వినిపిస్తున్నాయి. ఏది ఏమైనా ఈ కేసులో కిడ్నాపర్ల గుట్టు బయటకు రాకుండా జాగ్రత్త పడినట్లు అనుమానాలు ఉన్నాయి. జిల్లా ఎస్పీకి, కర్నూలు పోలీసులకు బాలుడి తల్లిదండ్రులు , బంధువులు సంతోషం వ్యక్తం చేస్తూ తమ కృతజ్ఞతలు తెలుపుకున్నారు